POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
29
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

20 జులై 2017, 25 షవ్వాల్ 1438 హి.ఖ, 20 వఫా 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**నిజానికి మసీహ్ మరణించాడు, శ్రీనగర్ లోని ఖానియార్ వాడలో వారి సమాధి గలదు. ఇదే సత్యము. నేడు అల్లాహ్ స్వయముగా తన శక్తిని ప్రదర్శించును, సత్యముతో పోరాడు వారితో అతడు పోరాడును. దేవుడు పోరాడడం విచిత్రమైన విషయమేమి కాదు, ఎందుకనగా అతడు తన నిదర్శనాలతో పోరాడును.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీ అభిమతం ప్రకారం ఏ కార్యము కోసం మరియమ్మ కుమారుడైనా మసీహ్ ఆకాశం నుండి అవతరించునో, అనగా (మీ అభిమతం ప్రకారం) మహ్దితో కలసి అతడు ఇతరులను బలవంతముగా ముస్లింలుగా మార్చుటకు యుద్ధము చేయును. ఇలాంటి మీ అభిమతం ఇస్లాంకు తలవంపులు తెచ్చిపెట్టును. ధార్మిక విషయంలో బలవంతము సమంజసమేనని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడ వ్రాసి యున్నది. వాస్తవానికి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో **లా ఇక్రాహ్ ఫిద్దీన్** అనగా ధార్మిక విషయంలో బలవంతము లేదని ప్రకటించాడు. అలాంటప్పుడు మరియమ్మ కుమారుడైనా మసీహ్‌కి బలవంతముగా ముస్లింలుగా మార్చుటకు అనుమతి ఎలా లభించును. అంతేగాకా ఇస్లాంను స్వీకరించుట లేదా హత్య చేయుట కాకుండా వారి నుండి మీరు పరిహారం కూడ తీసుకోకూడదనే అభిమతంను కల్గి యున్నారు. ఈ బోధన పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడ? ఏ ఆధ్యాయములో? ఏ భాగంలో ఉన్నదో తెలుపగలరు. ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదని పవిత్ర ఖుర్ఆన్ పదే పదే చాటి చెప్పుచున్నది. ఏ జాతులతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం చేశారో, ఆ యుద్ధాలు వారిని బలవంతముగా ముసల్మానులను చేయడం కోసం కాదని, కేవలం వారిని శిక్షించడం కోసమేనని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది. అనగా ముసల్మానులను హతమార్చిన, వారిని వారి ప్రాంతాల నుండి వలస వెళ్ళనట్లు చేసిన, వారిపై క్రూరముగా దౌర్జన్యం చేసిన అధిక సంఖ్యా బలం గల ఒక వర్గాన్ని శిక్షించడము కోసమే ఆ యుద్ధాలు చేయడమైనది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **ఉజిన లిల్లజీన యుఖాతలూన బిఅన్నహుం జులిమూ వ ఇన్నల్లాహ్ అలా నస్రిహిం ల ఖదీర్** అనగా ముసల్మానులతో యుద్ధం చేయుచున్న కుఫ్ఫారులను (అవిశ్వాసులను) పీడుతులైన కారణం చేత ఎదుర్కొనుటకు అనుమతి నివ్వడం జరిగినది. వారికి సహాయం అందించుటకు అల్లాహ్ సర్వ శక్తిమంతుడు. లేదా ఆ యుద్ధాలను కేవలం మనము ఆత్మరక్షణ కోసం ఎదుర్కొను యుద్ధాలుగా చెప్పుకోవచ్చును. అనగా ఇస్లాంను నాశనం చేయుటకు అత్యుత్సాహం చూపిన లేదా వారి ప్రాంతాలలో ఇస్లాం వ్యాపించకుండా ఎంతో కఠినమైన చర్యలు చేపట్టేవారు. కావున వారి నుండి తమను తాము రక్షించుకోవడం కోసం, తమ స్వేచ్ఛ హక్కును కాపాడడం కోసం యుద్ధాలు చేయవలసి వచ్చేవి. ఈ మూడు కారణాలే కాకుండా మరే కారణంతో కూడ అటు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాని, ఇటు వారి ఖులఫాలు గాని యుద్ధాలు చేయలేదు. ఇదియే గాకా అవిశ్వాసుల దౌర్జ్యంను ఇస్లాం భరించినంతగా మరే ధర్మము భరించనట్లుగా మనకు చరిత్రలో ఎక్కడ ఆనావాళ్ళు కూడ దొరకవు. ఇలాంటి పరిస్థితులలో మరియమ్మ కుమారుడైనా ఏసు మరియు మహ్ది ఇద్దరు రావడంతోనే ఏ ఒక్కరి నుండి ఏలాంటి పరిహారం స్వీకరించకుండా హతమార్చు పరంపరను ప్రారంభించుట ఏ విధముగా సాధ్యమగును. పైగా హత్తా యూతుల్ జిజియత అన్ యదిన్ వ హుం సాఘీరూన్ అను సూక్తిని కూడ రద్దుచేస్తూ అందుకు భిన్నముగా నడుచుకొందురా?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే రద్దుగాని పవిత్ర ఖుర్ఆన్ మరియు వాటి సూక్తులను రావడంతోనే రద్దుచేయాలని చూసే వారు ఏ విధముగా ఇస్లాంకు సారథులగుదురు. ఇంతటి ఘోరమైన విప్లవం సృష్టించబడినా కూడ ఖత్మేనభువ్వత్ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు చోటు చేసుకోదా?. ప్రవక్తృత్వ కాలం గడిచి నేటికి 1300 సంవత్సారాలు గడిచినవి. అంతర్గతముగా ఇస్లాం 73 వర్గాలలో చీలిపోయినది. సత్యమైన మసీహ్, ఆధారాలతో ప్రజల హృదయాలను గెలుచుకోవాడానికి ప్రయత్నించాలి గాని ఖడ్గం ద్వార కాదు. అంతేగాకా శిలువ ధర్మ సిద్ధాంతాలను కూడ నిజమైన ఆధారాలతో రద్దు చేయాలి గాని కర్రలతో, వెండితో, బంగారంతో, ఇత్తడితో నిర్మించిన శిలువలను కూల్చుతూ తిరగకూడదు. ఒకవేళ మీరు బలమును ప్రయోగించినచో మీ వద్ద మీ సత్యతకు కావలసిన నిజమైన ఆధారాలు లేవని చెప్పుటకు మీ బల ప్రయోగమే సాక్ష్యముగా నిలుచును. ప్రతి మూర్ఖుడు, దుష్టుడు సరైన ఆధారాలు లేనప్పుడే ఖడ్గం, తుపాకిలను చేత బూనును. ఆధారాలతో కాకుండా కేవలం ఖడ్గంతో వ్యాపించు ధర్మము ఏ మాత్రము దేవుని ధర్మమము కాదని నేను పదే పదే మీకు తెల్పుచున్నాను. ఒకవేళ మీరు ఇలాంటి జిహాద్‌ను వీడనిచో, కోపంలో, ఉద్రేకంలో సత్పుర్షులను, సత్యవంతులను దజ్జాల్ మరియు నాస్తికుడు అని నామకరణం చేస్తూ ఉన్నచో మేము ఈ రెండు పదాలు **ఖుల్ యా అయ్యుహల్ ఖాఫిరూన్. లా ఆబుదూ మా తఅబు దూన్** తోనే నా ఉపన్యాసమును ముగిస్తున్నాను. అంతర్గత కలహాలు, విభేదాలు చోటు చేసుకునే సమయంలో మీ కల్పిత మసీహ్, మీ కల్పిత మహ్ది ఎవరేవరిపై ఖడ్గం తిప్పును. సున్నీ వర్గీయుల దృష్టిలో షియా వర్గీయులను వధించుట సమంజసం కాదా?. అదే విధముగా షియా వర్గీయుల దృష్టిలో సున్నీ వర్గీయులను వధించడమే గాకా వారిని నామ రూపాలు లేకుండ చేయడం సమంజసం కాదా?. మీ అంతర్గత వర్గాలే పరస్పరం ఒకదానిని మరొకటి నాశనం చేసుకొనుట సరైనేదేనని సమర్ధించు కుంటున్నప్పుడు మీరు ఎవరెవరితో పోరాడుదురు. కాని దేవునికి ఖడ్గపు అవసరం ఏ మాత్రం లేదని గుర్తుంచుకోగలరు. అతడు తన ధర్మమును ఆకాశ నిదర్శనాల ద్వార భూమండల మంతయు వ్యాపింపజేసుకోగలడు. అతనిని అడ్డుకునే వారు ఎవ్వరు లేరు. ఇకపై ఏసు ఏనాడు అవతరించడని నిశ్చయముగా గుర్తుంచుకొనుము. ఎందుకనగా అతడు **ఫలమ్మ తవప్పైతని** అనే సూక్తి ఆధారముగా ప్రళయ కాలం నాడు (తన మరణంను) స్వీకరించునప్పుడు అతడు మరల ఈ భూమిపైకి రాడని స్పష్టముగా అర్ధమవుచున్నది. అంతేగాకా క్రైస్తవులు మార్గభ్రష్టులు కావడానికి గల కారణం నాకు తెలియదని తెల్పుటకు వారు ఈ సూక్తినే ఆధారం చేసుకుందురు. ఒకవేళ వారు మరల ఈ భూమండలంపై అవరించదలచినచో క్రైస్తవులు ఎందుకు మార్గభ్రష్టులైనరో తెలియదని ఎందుకు సమాధానం ఇచ్చెదరు. అందుకే వారు ఈ సూక్తిలో నేను రెండవ సారి భూమిపైకి వెళ్ళలేదని స్పష్టముగా తెలియజేశారు. ఒకవేళ ప్రళయ కాలం కన్న ముందు వారు మరల భూమిపై అవతరించ దలచినచో, ఖచ్చితముగా 40 సంవత్సరములు జీవితం గడపదలచినచో క్రైస్తవులు ఎందుకు మార్గ భ్రష్టులైనారో నాకు తెలియదని వారు ఎందుకు అల్లాహ్ ముందు అసత్యమాడుదురు. వాస్తవానికి వారు నేను రెండవ సారి అవతరించినప్పుడు సుమారు 40 కోట్లకు ఇంచు మించుగా క్రైస్తవులను భూమిపై పొందాను, వారందరిని క్షుణ్ణముగా పరిశీలించాను, వారు పూర్తిగా మార్గ భ్రష్టులైనారని నాకు అర్ధమైనది, అందుకే నేను క్రైస్తవులందరిని ముసల్మానులుగా మార్చాను, శిలువలను కూలగొట్టాను కావున నేను మీ బహుమానమునకు అర్హుడనని వారు చెప్పుకోవాలి. కాని నాకు వారి గురించి తెలియదని వారు ఎందుకు అసత్యము పలుకుదురు. మొత్తానికి ఈ సూక్తి ద్వారా మసీహ్ మరల అవతరించడని స్పష్టముగా అర్ధమవుచున్నది. నిజానికి మసీహ్ మరణించాడు, శ్రీనగర్ లోని ఖానియార్ వాడలో వారి సమాధి గలదు. ఇదే సత్యము. నేడు అల్లాహ్ స్వయముగా తన శక్తిని ప్రదర్శించును, సత్యముతో పోరాడు వారితో అతడు పోరాడును. దేవుడు పోరాడడం విచిత్రమైన విషయమేమి కాదు, ఎందుకనగా అతడు తన నిదర్శనాలతో పోరాడును. కాని మానవుని పోరాటం అభ్యంతర కరమైనదే, ఎందుకనగా వారు ఒత్తిడితో పోరాడెదరు.

(కిస్తియే నూహ్, రుహాని ఖజయిన్ సంపుటి 19, పుట 73-76)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (రెండవ భాగం)

## ఒకే వేదికపై మూడు తలాక్‌ల ధార్మిక వాస్తవికత మరియు మహిళల హక్కులు.

ఈ సందర్భమున మీకు ఈ విషయమును గూర్చి చెప్పడం కూడ తప్పుకాక పోవచ్చును. అదేమనగా, మూడు తలాక్‌ల ఆచారాన్ని సమర్థిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టిన అభిప్రాయాలు మరియు ప్రమాన పత్రం పట్ల ఆలిండియా ముస్లిం విమెన్ పర్సనల్ లా బోర్డ్ విచారణ వ్యక్త పరుస్తూ వాటిని వ్యతికేరించినది. అంతేగాకా ఇది పురుషుల ఆదిపత్యంతో కూడిన ముస్లిం పర్సనల్‌లా బోర్డ్ యొక్క తిరోగమణ అడుగు అని కూడ తెల్పినది.

ముస్లిం పర్సనల్ లాను కాపాడుకొనుటకు ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎన్నో సమావేశాలను నిర్వహించింది. అంతేగాకా బోర్డ్ అధికారులు భారతదేశంలోని ముఖ్యమైన, పెద్దవైన పట్టణాలలో ముస్లిం పర్సనల్ లా ఆవశ్యకతపై 20ల సంఖ్యలో సమావేశాలను నిర్వహించింది. అందులో పెద్ద పెద్ద ఉలమాలు ఈ అంశంపై ఉపన్యసించిరి. ప్రజలలో వికాసం నింపడం కోసం వికాస సభలను ఏర్పాటు చేస్తూ, ధార్మిక పరిజ్ఞానాన్ని అధికముగా నేర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చినది. అంతేగాకా ముస్లిం పురుషులు వారి భార్యలకు ఒకే సమయంలో మూడ్ తలాక్‌లు ఇవ్వకూడదని, ఇతరులకు మనపై వ్రేలు ఎత్తి చూపే అవకాశంను కల్పించకూడదని కూడ వేడుకొన్నది. అదే విధముగా ఎవరైనా ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినచో వారిని సమాజం నుండి వెలివెయ్యాలని కూడ బోర్డ్ ప్రకటించింది. ప్రజలలో అవగాహన కల్పించడం కోసం మహిళలు కూడ అనేక చోట్ల వికాస సభలను ఏర్పాటు చేయడం జరిగినది.

ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ తరపు నుండి పర్సనల్ లా కొనసాగించాలనే లక్ష్యముతో 5 కోట్ల మంది ముస్లింలతో సంతకాలు తీసుకోవడం జరిగినది. ఈ సంతకాలలో పాల్గొన్న 5 కోట్ల మంది ముస్లింలలో 2 కోట్ల 75 లక్షల మంది మహిళలు కాగా, 2 కోట్ల 25 లక్షల మంది పురుషులు గలరు. ముస్లింలలో మరియు ముస్లిం పర్సనల్ లాలో ఎలాంటి మార్పులకు అస్కారం ఉండదని ఈ ఉధ్యమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేయుటకు బోర్డ్ ప్రయత్నించినది.

తధ్వారా మూడ్ తలాక్‌లు మరియు ఇతర సమస్యలను చర్చిస్తూ ముస్లింలపై ఏ విదముగానైతే దాడి చేయుచున్నారో అందుకు భిన్నముగా రెట్టింపు స్థాయిలో ఆ సమస్యలను పరిష్కరించి వారి దాడులను తిప్పికొట్టుటకు భారతదేశపు ఉలమాల సంఘపు జనరల్ సెక్రటరి మౌలానా మహమూద్ మదని గారి అధ్యక్షతన అంతర్జాతీయ్య లా ఇన్‌స్టూట్యూట్‌ను కూడ ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సమావేశాలకు వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది ముఫ్తీలు, న్యాయవాదులు హాజరైనారు. ఈ సమావేశంలో పూర్వపు చీఫ్ జస్టిస్ ఎం.ఏ అహ్మది గారు మూడు తలాక్‌ల విషయంలో ఈ విధముగా సూచించిరి, " ఈ విషయంలో అందరు ఏకమై చర్చించవలెను. మరియు ఒక అభిప్రాయమునకు వచ్చిన తరువాత అందుకు తగిన పరిష్కారమును కూడ వెలికి తీయవలెను".

చీఫ్ జస్టిస్ ఎం.ఏ అహ్మది గారి సూచన ఆలోచించదగినదే.

మే11, 2017న సుప్రీంకోర్టులో మరొక సారి వాదనలు వినిపించడం జరిగినది. 5గురు సభ్యులు గల ధర్మ పీఠం కేవలం మూడు తలాక్‌ల విషయంలోనే వాదనలు వినడం జరుగుతుంది, బహు భార్యత్వంపై వాదనలు వినడం జరుగదని ఒకవేళ అవసరం వచ్చినచో హలాలపై కూడ వాదనలు వింటామని ముందుగానే తేల్చి చెప్పినది. ఆ తరువాత వాదనలు ప్రారంభించగా, ఒకవేళ ఈ మూడు తలాక్‌ల అంశం ధార్మిక అంశంతో ముడిపడి యున్నట్లు మాకు అనిపించినచో ఈ అంశంలో మేము తల దూర్చభోమని కూడ ధర్మ పీఠం స్పష్టం చేసింది. మే 11 నాటి వాదనలలో మూడు తలాక్‌ల విషయమై చీఫ్ జస్టిస్ గారు కొన్ని ప్రశ్నలను ఇలా సందించిరి. మూడు తలాక్‌ల అంశం ఇస్లాం ధర్మముతో ముడిబడి ఉన్నదా?. కోర్టులు అందులో ప్రమేయం కల్పించుకోవచ్చునా?. మూడు తలాక్‌లను పవిత్రమైన అంశంగా భావిస్తారా?. దీని ధ్వారా ప్రాథమిక హక్కులకు ఎక్కడైన భంగం కల్గుతుందా?. రెండవ రోజు అనగా మే 12 నాటి వాదనలలో జే.ఎస్ కెహర్ గారి అధ్యక్షతన ఏర్పాటు అయిన 5గురు సభ్యులు గల ధర్మ పీఠం మూడు తలాక్‌ల అంశంను చర్చిస్తూ, మూడు తలాక్‌ల ఆచారం ద్వారా వివాహ బంధమును చాలా హేయమైన రీతిలో తెంచడం జరుగుతుందని తెలుపడం జరిగినది. తదుపరి వాధనలలో ప్రభుత్వం తరుపున నియమితులైన అటార్ని జనరల్ మకల్ రహోతోగి గారు ఆధారాలను చూపుతూ ఒకవేళ సౌది అరబ్, ఈరాన్, ఇరాక్ మొ॥ పలు 25 దేశాలలో మూడు తలాక్‌ల ఆచారం రద్దు చేయబడినప్పుడు భారతదేశంలో ఎందుకు రద్దు చేయకూడదని ప్రశ్నించెను.

ఈ విధముగా 5గురు సభ్యులతో కూడిన ధర్మపీఠం మూడు తలాక్‌ల అంశంపై పూర్తిగా వాదనలు విన్నాక తమ తీర్మానమును వినిపించుటకు పొందుపర్చినది. పర్సనల్ లా బోర్డ్ యొక్క జనరల్ సెక్రటరి మౌలానా వలి రహ్మాని గారు కోర్టు ఇచ్చే తీర్పుకు కట్టుబడి ఉంటామని ధర్మ పీఠానికి తెలియజేయడం జరిగినది.

బహుశ దేశంలో సంవత్సరము పాటు కొనసాగిన ఈ వాడి, వేడి వాతవరణంను ఎంతో సంక్షిప్తముగా తెలియజేసిన తరువాత ఇప్పుడు మన ముఖ్యమైన అంశం అనగా, ఒకే వేదికపై మూడు తలాక్‌ల యొక్క ధార్మిక వాస్తవికత ఏమిటి?, ఒకవేళ ఎవరైనా ఒకే వేదికపై తన భార్యకు మూడు తలాక్‌లు ఇచ్చినచో అది ఏ విధముగా అమలు చేయబడుతుంది?, ఇస్లాం ధర్మమును అనుసరించి ఏ విధముగా తలాక్ ఇవ్వవలెను. అనే విషయాలను గూర్చి ఇప్పుడు మనము తెలుసుకుందాము.

మన ప్రియతమ నాయకుడు సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. వారిపై పవిత్ర ఖుర్‌ఆన్ వంటి ఒక గొప్ప ధార్మిక గ్రంథము అవతరించబడినది. అంతేగాకా వారు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అందరికన్న స్పష్టముగా అర్థం చేసుకున్న వారు. కావున మనము వారి బోధనల ప్రకారం ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చు ఆచారమును చూసినచో, అట్టి ఆచారమునకు ఇస్లాంలో ఎలాంటి స్థానం లేదని అర్థమవుతుంది. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇలాంటి అనైతిక ఆచారాలను దురాచారాలుగా పరిగణిస్తుంది. అంతేగాకా వాటిపై విచారము వ్యక్తం చేస్తుంది.

నేడు ముసల్మానులు కేవలం తలాక్ విషయంలోనే గాకుండా ధర్మ శాస్త్రానికి ఎలాంటి సంబంధము లేని వివిధ అన్యారాధనలకు, దురాచారాలకు అలవాటు పడి తమను తాము మార్గభ్రష్టత్వం, దుర్మార్గములో పడేసుకుంటున్నారు. ఇలాంటి కాలంలో అంధాకారముల నుండి ప్రత్యేకించి ముసల్మానులను, సాధారణముగా ప్రపంచీకులను బయటకు తెచ్చుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించ వలసిన నాయకుడు, వాగ్దాత ఇమాం, వాగ్దాత మసీహ్ మరియు కల్కి అవతార పురుషుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారి రూపంలో అవతరించిరి. వారు దైవాదేశాను సారం 1889 సం॥లో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను స్థాపించిరి. తద్వారా ఇస్లాం బోధనలకు ప్రతీకగా నిలుచునట్టి ఒక పావనమైన, పరిశుద్ధమైన సమాజంను వారు ఏర్పాటు చేసిరి. అందుకే నేడు స్వచ్ఛమైన ఇస్లాం రూపు రేఖలను చూడ దలచుకున్నచో అది కేవలం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ద్వారనే చూడవచ్చును. నేడు ప్రపంచ శాంతి, సౌభ్రాంతుత్వం కేవలం ఈ సంస్కర్త, నాయకుడు మరియు వారి జమాఅత్‌తో ముడిపడి ఉండడం ద్వారనే సాధ్యమవును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

(8 **పేజిలో చదువుము**)

# జుమా ప్రసంగము

దైవభీతికి ప్రవర్తనలు అనివార్యమని నేను గత ఖుత్బాలో చెప్పియుంటిని. ఒక వ్యక్తిలో అన్ని రకాల ప్రవర్తనలు యున్నప్పుడే అతడు ధర్మబద్ధుడగునని హజ్రత్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపెను. కనుక అన్ని రకాల ప్రవర్తనలను అవలంభించుటకు విశ్వాసి ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా ఆచరించమని తెల్పిన ఆదేశాలను ఆచరించివలెను. వేటి నుండి దూరముండవలెనని అల్లాహ్ ఆదేశించునో వాటి నుండి దూరమున్నప్పుడే ధర్మబద్ధునికి అని వార్యమైన గొప్ప ప్రవర్తనలు అతనిలో ఏర్పడవచ్చును. కాని కొన్ని ప్రవర్తనలు ఒక విశ్వాసిలో లేనిచో అతని విశ్వాస ప్రామాణికము ప్రమాదములో పడును. అతనిలో ఆయా గుణాలు ఉన్నవా? లేవా? అని అల్లాహ్ తాలా పరీక్షించును.

మానవుడు దేవునిపై నమ్మకంను వదిలి వేసినప్పుడు, అల్లాహ్ తాలా అతనికి వద్దకు రాడు, ఈ విషయమును వారు " ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫీ" లో తెల్పిరి. మరల లేఖ్చర్ లాహోర్‌లో ఈ విధముగా తెల్పిరి, " విగ్రహారాధనల నుండి అబద్ధము నుండి దూరముండుము. ఈ రెండు అపవిత్రమైనవి.''

మన పాపాల చిట్టా అంతయు అల్లాహ్ వద్ద యుండును. ప్రజల కంప్యూటర్స్ చెడిపోవును. ఆగిపోవును. సైబర్ దాడులు కూడ జరుగును. చిట్టా అంతయు కనుమరుగవును. కాని అల్లాహ్ తాలా వద్ద చిట్టాను ఎవరు చెరిపి వేయలేరు. అదియంతయు భద్రముగా యుండును. మానవుడు కొన్ని సాకులను చూపి ప్రపంచపు శిక్షల నుండి బయట పడవచ్చును. కాని అతడు అల్లాహ్ తాలాను మోసము చేయలేడు. అందుకే వారిట్లనిరి. మీరు శాశ్వత పుణ్యములను అలవర్చుకోవలెను. పుణ్యములను క్రమం తప్పకుండా ఆచరించవలెను. క్షమాపణ కోరినప్పుడు, మానవుడు పాపముల నుండి దూరముండుటకు ప్రతిజ్ఞ చేసినప్పుడు దానిని సదా పాటించుటకు ప్రయత్నించవలెను.

ఈ ప్రపంచీకులకు ఎవ్వరు మార్గదర్శకులు లేకున్నను, వారు కూడ భార్య, భర్తల పరస్పర తగాదలకు కారణం వారు ఆడే అబద్ధములే అని తెల్పిరి. అంతేగాకా అబద్ధమాడుటను ఒక పెద్ద పావముగా పేర్కొనిరి. చాలా పెద్ద అబద్ధముగా పేర్కొనిరి. అలాంటిది మార్గదర్శకం చేయువారు ఉన్నటువంటి ప్రజలు అబద్ధమాడినచో అది ఇంకా పెద్ద తప్పుగా భావించబడును. ఇంతకన్న ఘోర పరిస్థితులు కూడ ఎదురుకావచ్చును. ఎందుకనగా వారు అల్లాహ్ తాలా ఆదేశాలకు భిన్నముగా నడుచుకొనుచున్న వారగుదురు. ఇలా నడుచుకునేవారు తమ పాపములను క్షమింపజేసుకుట నుండి కూడ దూరమైపోవుదురు. అంతేగాకా అల్లాహ్ తాలా నుండి ఏ విజయాలు చేకూరుననే వాగ్దానములు గలవో అవి కూడ వారి నుండి దూరమగును. ఇలాంటి నడవడిక నడుచుకునే వారికి ఇది ఎంతో విచారించదగిన స్థితి.

ఈ ప్రామాణికములు కేవలం తాత్కాలికమైన ప్రయోజనాల వరకే పరిమితం కాదు. ప్రతి రోజు కొనసాగించు సమాజిక అంశాలకే పరిమితం కాదు, ఇది ఒక విశ్వాసి సత్యతకు ప్రామాణికము. ఒక శత్రువుకు నష్టము కల్గించుటకు కూడ అబద్ధమును పలుకరాదు. ఒక శత్రువుతోనే ఇంతటి నిజాయితితో కూడిన ప్రామాణికమును అనుసరించుచున్నప్పుడు పరస్పర అనుబంధాలలో సత్య ప్రామాణికము పెరిగినచో ప్రేమల ప్రామాణికము కూడ పెరుగును. ప్రేమలో అబద్ధము ఉండదు. ఒకరితో ప్రేమగా ఉంటూ అతనితో అబద్ధము ఆడడం సాధ్యము కాదు. ఎందుకనగా ప్రేమ అసాధరణమైనది. ఈ ప్రామాణికములను మనము పొందవలెను. సత్యమునకు ఇలాంటి ప్రామాణికములు ఉన్నచో ఒక సోదరుడు మరొక సోదరున్ని ఎన్నడు మోసం చేయలేడు.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 16 జూన్ 2017 (09 ఎహ్‌సాన్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

దైవభీతికి ప్రవర్తనలు అనివార్యమని నేను గత ఖుత్బాలో చెప్పియుంటిని. ఒక వ్యక్తిలో అన్ని రకాల ప్రవర్తనలు యున్నప్పుడే అతడు ధర్మబద్ధుడగునని హజ్రత్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపెను. కనుక అన్ని రకాల ప్రవర్తనలను అవలంభించుటకు విశ్వాసి ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా ఆచరించమని తెల్పిన ఆదేశాలను ఆచరించివలెను. వేటి నుండి దూరముండవలెనని అల్లాహ్ ఆదేశించునో వాటి నుండి దూరమున్నప్పుడే ధర్మబద్ధునికి అని వార్యమైన గొప్ప ప్రవర్తనలు అతనిలో ఏర్పడవచ్చును. కాని కొన్ని ప్రవర్తనలు ఒక విశ్వాసిలో లేనిచో అతని విశ్వాస ప్రామాణికము ప్రమాదములో పడును. అతనిలో ఆయా గుణాలు ఉన్నవా? లేవా? అని అల్లాహ్ తాలా పరీక్షించును.

దైవభీతి తదుపరి అంశం. ముందుగా తమ విశ్వాసాన్ని కాపాడుకోవలెను. వీటిలో అన్నిటి కంటే ముఖ్యమైనది , అత్యవసరమైనది సత్యమును పలకడం, అబద్ధముతో దూరముండడం. పవిత్ర ఖురఆన్‌లో అల్లాహు తాలా ఇట్లనెను. **ఫజ్‌తనిబుల్ రిజ్‌సా మినల్ అవ్‌సాని వజ్‌తనిబుల్ ఖౌల జ్జురు.** (అల్ హజ్; 31) మీరు విగ్రహముల మలినము నుండి దూరముండుము, అబద్ధమడుట నుండి దూరముండుము. విగ్రహారాధనను అబద్ధములో కలిపి మీలో సత్యము పలుకు అలవాటు లేనిచో ఇది కూడ విగ్రహారాధన వంటి పెద్ద పాపమేనని స్పష్టము చేసెను. ఒక విశ్వాసికి అల్లాహు తాలా ఏకత్వముపై విశ్వాసమును పెంచుకొని బాహ్యాంతర విగ్రహాల మలినములో కూడ పడియుండుట అసాధ్యము. ఇదెంతో పెద్ద స్పష్టమైన హెచ్చరిక. విశ్వాస ప్రకటన చేయువారు విశ్వాసులైనచో సత్యపు గొప్ప ప్రామాణికమునకు చేరవలెను. లేనిచో తన విశ్వాసము పట్ల చింతించవలెను.

దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సల్లాం చాలా వ్యాకులతను వ్యక్తపరిచారు. విగ్రహారాధన అంటే ఏమిటో వారు చాలా స్పష్టముగా తెల్పిరి. మీరు మీ విశ్వాసమును ఏ విధముగా కాపాడుకోవలెనో, అందులో ఏ విధముగా అభివృద్ధి చెంద వలెనో, అందుకోసం ఎలాంటి విగ్రహాలను, వాటి మలినాల నుండి తమను తాము రక్షించుకోవలెనో, అందుకోసం ఏ విధానాన్ని అనుసరించవలెనో వారు తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును తమ అనేక రచనలలో కూడ ప్రస్తావించిరి. ఈ విషయములో ఎంతో ఆందోళనను కూడ వ్యక్తి పర్చిరి. ప్రతి అహ్మదీ ఈ విషయములను ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. తద్వారా మనము మన విశ్వాసములను దృఢ పరచుకొంటూ దైవభీతి వైపు వెళ్లువారమగుదుము గాక! వారి వివిధ ఉపదేశములను నేను మీ ముందు ప్రస్తావించెదను. వినడానికి ఇవన్ని ఒకే విషయముల గోచరించును, కాని ప్రతి ఉపదేశములో ఒక్కొక్క రకమైన గుణపాఠము, హితబోధ గలదు.

వారు తమ పుస్తకమైన నూరుల్ ఖురఆన్‌లో ఈ విధముగా తెల్పిరి: "అసత్యవంతున్ని కూడ పవిత్ర ఖురఆన్ విగ్రహారాధకునిగా పేర్కొన్నది. అల్లాహ్ తాలా ఇట్లనెను. **ఫజ్‌తనిబుల్ రిజ్‌సా మినల్ అవ్‌సాని వజ్‌తనిబుల్ ఖౌల జ్జురు.** (అల్ హజ్;31) అనగా అపవిత్రమైన విగ్రహములతో, అబద్ధముతో దూరముండుము," ( ఈ రెండు కూడ అపవిత్రమైనవి, రెండు చెడ్డవి, వీటి నుండి

దూరముండవలెను.)

(నూరుల్ ఖుర్ఆన్ సంఖ్య 2, రుహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 403)

అబద్ధమాడినచో మానవుడు అల్లాహ్ తాలా నుండి దూరమవునను విషయమును తెల్పుచు, అసత్యవంతుడిని అల్లాహ్ తాలా వదిలివేయునను విషయమును గూర్చి వారిట్లు తెల్పిరి: "విగ్రహారాధనల నుండి మరియు అబద్ధమాడుట నుండి దూరముండుము, అనగా అబద్ధము కూడ ఒక విగ్రహమే. దీనిపై నమ్మకం పెంచుకొను వారు దేవునిపై నమ్మకంను వదిలి వేయుదురు. కావున అబద్ధము లాడినచో అల్లాహ్ తాలా కూడ దూరమవును. "

(ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రుహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 361)

మానవుడు దేవునిపై నమ్మకంను వదిలి వేసినప్పుడు, అల్లాహ్ తాలా అతనికి వద్దకు రాడు, ఈ విషయమును వారు " ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫీ" లో తెల్పిరి. మరల లేఖ్చర్ లాహోర్‌లో ఈ విధముగా తెల్పిరి, " విగ్రహారాధనల నుండి అబద్ధము నుండి దూరముండుము. ఈ రెండు అపవిత్రమైనవి."

(లేఖ్చర్ లాహోర్ రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 157)

కావున పవిత్రుడగుటకు అబద్ధము, మరియు ఇతర అన్ని రకాల అన్యారాధనను మానవుడు వీడుట అనివార్యము.

మరల వారొక సమావేశంలో ఇట్లనిరి: " పవిత్ర ఖుర్ఆన్ అబద్ధమును ఒక అపవిత్రమైనదిగా, మలినమైనదిగా పేర్కొనడం జరిగినది. ఈ విషయమును అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **ఫజ్‌తనిబుల్ రిజ్‌సా మినల్ అవ్‌సాని వజ్‌తనిబుల్ ఖౌల జ్జురు.** (అల్ హజ్ :31) చూడుము ఇక్కడ అబద్ధమును విగ్రహముతో సమానముగా పోల్చెను. వాస్తవానికి అబద్ధము కూడ ఒక విగ్రహమే. లేనిచో మానవుడు సత్యమును వీడి మరో వైపు ఎందుకు పోవును. ఏ విధముగానైతే విగ్రహాలకు ఎలాంటి వాస్తవికత ఉండదో అదే విధముగా అబద్ధమునకు కూడ ఎలాంటి వాస్తవికత ఉండదు. అసత్యులపై నమ్మకము ఎంత వరకు సన్నగిల్లుననగా వారు సత్యము పలికినా ఇందులో కూడ కొంతమేరకు అబద్ధము యుండవచ్చుననే ఆలోచన కలుగును. అసత్యులు తమ అసత్యమును వదిలి వేయాలని ఆశించినచో ఆ అలవాటు త్వరగా దూరము కాదు. కొంత కాలము వరకు శ్రమించిన తరువాతనే సత్యము పలుకు అలవాటు పడును."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 350)

కొందరు ఎంతగా అలవాటు పడుదరనగా వారు మాట్లాడే ప్రతి మాటలో కొంత అబద్ధము ఉండును. అటువంటి వారు చాలా వరకు శ్రమించవలెను. చాలా కాలం శ్రమించవలసి యుండును. ఆ తరువాత నిజము పలకడం అలవాటు అగును.

ప్రపంచములో సాఫల్యము పొందుటకు ఎంతో కొంత అబద్ధమును పలకవలసి యుండును, లేనిచో జీవనం చాలా కష్టముగా గడుచిపోవునని ఆలోచించువారి ఆలోచనలు సరైనవి కావని తెల్పుచు వారు ఇట్లనిరి:

" విగ్రహారాధనతో పాటు అబద్ధమును కల్పడమైనది. ఏ విధముగానైతే మూర్ఖుడు దేవున్ని వదిలి వేసి విగ్రహము ముందు తన తలను వంచునో, అదే విధముగా సత్యమును వీడి తన స్వార్థం కోసం అబద్ధమును కూడ ఒక విగ్రహం వలె మలచుకొనును. ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా అబద్ధమును విగ్రహముతో పోల్చేను. దానికి సమానమైనట్లుగా తెలుపెను. ఏ విధముగానైతే ఒక విగ్రహారాధకుడు విగ్రహం నుండి మోక్షమును ఆశించునో, అదే విధముగా అబద్ధమాడు వ్యక్తి అబద్ధమును విగ్రహముగా భావించుకొని దాని నుండి మోక్షమును ఆశించును. ఎంతటి చెడ్డ అలవాటు ఇది. మీరు ఎందుకు విగ్రహారాధన చేయుచున్నారు, వీటిని వదిలి వేయుమని వారికి సూచించినచో మేము ఎందుకు వాటిని వీడాలి. అవి లేనిచో మా జీవన మనుగడ సాగదని సమాధానం ఇచ్చెదరు. అబద్ధమే తమ జీవన మనుగడ అని భావించడం కన్న మరో దుర దృష్టకరమైన అంశం మరొకటి ఉండునా?. కాని నేను మీకు తెల్పునదేమనగా చివరికి సత్యమే గెలుచును. విజయము, సాఫల్యము రెండు సత్యముకే దక్కును.

మరల ఇట్లనిరి: " అబద్ధము వంటి మరో నీచమైన వస్తువు లేదు. నిజము పలుకువారు బంధించబడుతారని సర్వసాధరణముగా ప్రాపంచికులు భావించెదరు. కాని దీనిని నేనెల నమ్మగలను. నాపై ఏడు వ్యాజ్యములు మోపబడినవి. అల్లాహు తాలా అనుగ్రహముతో ఒక్క వ్యాజ్యములో కూడ అబద్ధపు ఒక్క పదమును కూడ వ్రాయవలసిన అవసరం నాకు రాలేదు. ఏ ఒక్క వ్యాజ్యములోనైన దేవుడు నాకు అపజయమును కల్పించినట్లు ఏ ఒక్కరైనా నాకు చూపగలరా?. సత్యుని సహాయకుడు అల్లాహుయే. సత్యవంతున్ని అతను శిక్షించునా. ఇటులైనచో ప్రపంచములో ఎవరు సత్యము పలుకుటకు సాహసించరు. అల్లాహు తాలాపై నిజమైన నమ్మకము పోవును. సత్యవంతులు సజీవ మృతులగుదురు." మరల ఇట్లనిరి. "నిజము చెప్పినందున శిక్షకు గురి అయ్యేవారు నిజము చెప్పినందుకు శిక్షించబడరు. వారి అతి రహస్య పాపముల వలన వారికి ఆ శిక్ష లభించును. వారి పాపములు, దురాక్రమముల పట్టిక అల్లాహు తాలా వద్ద గలదు. వారివి అనేక తప్పులు యుండును. ఏదో ఒక దాని వలన వారు శిక్ష పొందుతారు."

(అహ్మదీ మరియు ఘైర్ అహ్మది మే క్యాఫరఖ్ హై? రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 478-480)

మన పాపాల చిట్టా అంతయు అల్లాహ్ వద్ద యుండును. ప్రజల కంప్యూటర్స్ చెడిపోవును. ఆగిపోవును. సైబర్ దాడులు కూడ జరుగును. చిట్టా అంతయు కనుమరుగవును. కాని అల్లాహ్ తాలా వద్ద చిట్టాను ఎవరు చెరిపి వేయలేరు. అదియంతయు భద్రముగా యుండును. మానవుడు కొన్ని సాకులను చూపి ప్రపంచపు శిక్షల నుండి బయట పడవచ్చును. కాని అతడు అల్లాహ్ తాలాను మోసము చేయలేడు. అందుకే వారిట్లనిరి. మీరు శాశ్వత పుణ్యములను అలవర్చుకోవలెను. పుణ్యములను క్రమం తప్పకుండా ఆచరించవలెను. క్షమాపణ కోరినప్పుడు, మానవుడు పాపముల నుండి దూరముండుటకు ప్రతిజ్ఞ చేసినప్పుడు దానిని సదా పాటించుటకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి: మేము ఏ విధముగా అబద్ధమును వదిలి వేయగలము?, అది లేకుండా మా జీవితమే లేదు కాదా? అని ప్రపంచీకులు అంటూ ఉంటారు. ఇది ఏదో ఒక్క గొప్ప ఘనకార్యమును సాధించుటకు వారు అబద్ధమును ఆడడం లేదు. కేవలం వారు చిన్న చిన్న విషయములో కూడ అబద్ధము పలుకుదురు. కొద్ది రోజుల క్రితం నేష్నల్ జియోగ్రాపిక్ పత్రిక వచ్చెను. అందులో అబద్ధము గురించి పెద్ద వ్యాసము ఉండెను. మనము ఎందుకు అబద్ధమాడుచున్నము అనే పరిశోధన గూర్చి అందులో గలదు. చివరికి అందులో వారు విజయాలు కొన్ని సందర్భాలలో అబద్ధమాడడం వలనే వరించునని తెలుపబడమైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వీరి ఆలోచనలను గూర్చి తెల్పినట్లుగా వీరు అబద్ధమాడడం వలనే విజయాలు వరించునని భావిస్తుండిరి. అందులో అతడు కూడ ఈ విషయమునే తెల్పి చెప్పెను. అంతేగాకా అబద్ధమాడడం మానవుని స్వభావంలో గలదని నిరూపించుటకు కూడ అతడు ప్రయత్నించెను. వాస్తవానికి ఇది మానవుని స్వభావం కాదు, పరిసరాలే మానవున్ని అబద్ధమాడునట్లు చేస్తుంది. అంతేగాకుండా వారికి కొన్ని ప్రాపంచీక ఆశయాలు కూడ ఉండును. ఈ విధముగా అతడు తన వ్యాసంలో అబద్ధమాడుట సమంజసమేనని తెల్పుటకు ప్రయత్నించెను. ఈ అలవాటు బాల్యం నుండే పడునని నిరూపించుటకు ఎంతగానో ప్రయత్నించెను. వాస్తవానికి బాల్యంలో కూడ పరిసరాల ప్రభావం వలనే వారిలో ఇలాంటి అలవాట్లు చోటు చేసుకొనును. ఇప్పుడు వారి పరిస్థితి ఎంతగా దిగజారి పోయినదనగా అబద్ధమాడు పోటిలో పాల్గొను వారి ఫోటోలను కూడ వారు ప్రచురించడం జరిగినది. వారిలో కూడ చాంపియన్‌లుగా ఎన్నుకోబడుతారు, వారికి కూడ బహుమానాలు అందించడం జరుగుతుంది. అలాంటి బహుమానాలను పొందు వారిలో ఒకరు ఈ విధముగా తెలుపెను. నేను మీకు తెల్పు కొన్ని కథలు సత్యముతో కూడినవై యుండును. కాని వాటిలో నేను అబద్ధమును కలుపనిచో వినే వారికి అవి చాలా భోరుకొట్టును. ప్రజల దృష్టి మరలును. అందుకే ప్రజల దృష్టని ఆకర్షించుటకు అబద్ధములు ఆడవలసి యుండును.

ఆ వ్యాసంలో పిల్లల నుండి రాజకీయ నాయకుల వరకు, ఇతర శాఖలకు చెందిన వారి నుండి ప్రారంభించి శాస్త్రవేత్తల వరకు అబద్ధములాడుదురని, అంతేగాకా ఈ సమాజంలో, చుట్టు ప్రక్కల పరిసరాలలో కూడ నలువైపుల అబద్ధము ఆవహించుకొని యున్నదని కూడ పేర్కొనబడినది. వారి దృష్టిలో అబద్ధము నుండి బయటపడు మార్గమే లేదు. అందుకోసమే వారు తప్పని పరిస్థితులలో అబద్ధము ఆడవలసి వస్తుందని తెల్పుచుండిరి.

మనము ఈ పశ్చిమ దేశీయుల సత్య ప్రామాణికము ఎంతో ఉన్నతమైనదని భావిస్తాము కాని ఈ వ్యాసంను చదువిన తరువాత వారు మాట్లాడే ప్రతి మాటలో అబద్ధము ఉండునని మనకు తెలుస్తుంది. వారు సర్వే చేయగా తెలిసినదేమనగా

ప్రతి వ్యక్తి రోజు 3,4 అబద్ధములాడును. ఈ అబద్దాలన్ని అనేక రకాలలో గలవు. ఎవరికైనా ఏమైనా మార్గదర్శనము చేయదలచినచో సరిగ్గా చేయరు. అందులో కూడ అబద్ధము పలికెను. ఒకరిని మోసము చేయుటకు అబద్ధమాడుతారు. తమ లోపములను దాచిపెట్టుకు అబద్ధమాడుతారు. తమ గురించి తప్పుడు ప్రభావము కలిగించుటకు అబద్ధమాడుతారు. తన అహంకారము కొరకు అబద్ధమాడుతారు. ఇవి చిన్న చిన్న అబద్ధములు.

పెద్ద అబద్ధములలో భాగంగా అతడిట్లు తెలిపెను. భార్యభార్తలు వివాహేతర సంబంధములను దాచి పెట్టుటకు అబద్ధమాడుతారు. స్వతంత్రత వలన భార్యభార్తలకు అక్రమముగా స్నేహములు ఏర్పడినప్పుడు అందుకు అబద్ధమాడవలసి వచ్చును. అబద్ధము తెలిసిపోయినప్పుడు కలహాలు మేదలగును. అనంతరం విడాకుల వరకు వెళ్లుతారు.

పరిశీలించినచో అబద్ధమాడినందుకే మన వద్ద కూడ విడాకుల శాతం పెరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రాథమిక సూత్రమునే గుర్తించి మన నిఖహ్ ఖుత్బాలలో ఏ సూక్తులను పఠించాలని నిర్ణయించబడెనో వాటిలో ఈ సూక్తి కూడ గలదు. **యా అయ్యుఅల్లజీనా ఆమనుత్తకుల్లాహ్ వఖూలూ ఖౌలన్ సదీదా** (అల్ అహ్జాబ్; 71) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహుకు భయపడుము. స్పష్టమైన, సరియైన మాట మాట్లాడుచుండుము. ఇంకా ఇట్లనెను. **యుస్లిలకుం ఆమాలుకుం వయఘ్ఫిర్లకుం జునూబకుం వమన్ యుతీ ఇల్లాహ్ వరసూలహు ఫకద్ ఫాజ ఫౌజన్ అజీమా.** (అల్ అహ్జాబ్: 72) అనగా అతడు మీ కొరకు మీ కర్మలను సంస్కరించును. మీ పాపములను క్షమించును. ఎవరేని అల్లాహు అతని ప్రవక్తకు విధేయుడైనచో నిశ్చయముగా అతడు గొప్ప విజయము పొందినవాడగును. ఇట్లనిరి. స్వతంత్రత పేరున ముసుగులు అంతమైనప్పుడు అనుమానాలు పుట్టును. అనంతరం అపనమ్మకం కలుగును. ఆ తరువాత అబద్ధమును ఆశ్రయించవలసి వచ్చును. ఇలా ఎన్నడు అంతం కాని ఒక పరంపర మొదలగును.

భార్యభార్తల సంబంధములో సత్యమునకు అలాహు తాలా ఎంత ప్రాధాన్యతనిచ్చినాడనగా ఎలాంటి దాగుడుమూతలు యుండని గొప్ప సత్యపు ప్రామాణికమును కలిగియుండవలెను. తద్వారా మీ సంబంధములు అనందముగా కొనసాగును. మీ పిల్లలు కూడ అనేక సమస్యల నుండి రక్షింపబడుదురు. అల్లాహ్ తాలా మీ పాపములను కూడ క్షమించును. గొప్ప విజయము, పెద్ద పెద్ద సఫలములు కూడ అందించును. ఇది ఇస్లాం అందమైన ఆదేశము. ఇంత చెప్పినను స్పష్టమైన సత్యము పలుకని వారి కంటే దురదృష్టవంతులు మరెవరుండురు. మన వద్ద కూడ ప్రజలు అల్లాహ్ తాలా నియమించిన నిబంధనను వదిలి వేస్తున్నందుకే విడాకుల సమస్య రోజు రోజుకు పేరుగుచున్నది.

ఈ ప్రపంచీకులకు ఎవ్వరు మార్గదర్శకులు లేకున్నను, వారు కూడ భార్య, భర్తల పరస్పర తగాదలకు కారణం వారు ఆడే అబద్ధములే అని తెల్పిరి. అంతేగాకా అబద్ధమాడుటను ఒక పెద్ద పాపముగా పేర్కొనిరి. చాలా పెద్ద అబద్ధముగా పేర్కొనిరి. అలాంటిది మార్గదర్శకం చేయువారు ఉన్నటువంటి ప్రజలు అబద్ధమాడినచో అది ఇంకా పెద్ద తప్పుగా భావించబడును. ఇంతకన్న ఘోర పరిస్థితులు కూడ ఎదురుకావచ్చును. ఎందుకనగా వారు అల్లాహ్ తాలా ఆదేశాలకు భిన్నముగా నడుచుకొనుచున్న వారగుదురు. ఇలా నడుచుకునేవారు తమ పాపములను క్షమింపజేసుకుట నుండి కూడ దూరమైపోవుదురు. అంతేగాకా అల్లాహ్ తాలా నుండి ఏ విజయాలు చేకూరుననే వాగ్ధానములు గలవో అవి కూడ వారి నుండి దూరమగును. ఇలాంటి నడవడిక నడుచుకునే వారికి ఇది ఎంతో విచారించదగిన స్థితి.

అతను మరల అందులో ఈ విధముగా కూడ వ్రాసెను. ప్రజలు తమ తప్పులను కప్పిపుచ్చుకొనుట కొరకు అబద్ధమాడుదురు. అధిక శాతం ఇతరుల నుండి తప్పించుకొనుటకు అబద్ధమాడుదురు. కొందరు కొందరితో కలవడం ను ఇష్టపడరు అందుకే వారి నుండి తప్పించుకొనుటకు భార్య ద్వారా లేదా పిల్లల ద్వారా ఇంట్లో లేడని చెప్పించుకుంటారు. లేదా ఫోన్ చేసిన వారికి ఇంట్లో మా మమ్మి లేదని, లేదా మా నాన్న లేడని పిల్లలతో చెప్పించుకుంటారు. ఈ విదముగా వారు తమ పిల్లలకు కూడ అబద్ధమును నేర్పిస్తుంటారు. ఇది మానవ స్వభావం కాదు, పెద్దలే తమ ఆచరణల ద్వారా పిల్లలకు అబద్ధముఆడడం నేర్పించెదరు.

మరల అతడు ఈ విధముగా వ్రాసెను. మరి కొంత మంది ఎలాంటి ప్రేరణ లేకున్నను అబద్ధమాడుదురు. అలవాటు కూడ పరిసరాల ప్రభావం వలనే పడుతుంది. మరల ఇలా వ్రాసెను కొందరు వాస్తవాలను దాచి పెట్టుటకు కూడ అబద్ధమాడుతుంటారు.

కొందరు ఇతరులకు నష్టము కల్గించుటకు అబద్ధమాడుతుంటారు. ఇతరుల ముందు మంచి వారిగా గుర్తింపు పొందుటకు అబద్ధమాడుతుంటారు. ఇతరులను నవ్వించుటకు అబద్ధమాడుతుంటారు. జోకులు వినిపించుటకై అబద్ధములు ఆడుదురు. వాస్తవానికి సత్యమైన వాక్యములతో కూడ జోకులు వినిపించవచ్చును.

మరి కొందరు తమ స్వార్థం కోసం అబద్ధమాడుదురు, తమ ఆర్థిక స్థితిని మెరుగు పర్చుకోవడం కోసం అబద్ధమాడుదురు. ఈ సర్వే అనేక రకాలు అబద్ధమాడు వారి శాతంను కూడ తెల్పినది. అందులో తమ తప్పులను కప్పిపుచ్చుకునే వారు, ఆర్థిక లాభం గడించువారు, ఇతర ప్రయోజనాలను పొందువారు, ప్రజల నుండి తప్పించుకొనువారు, ఈ నాలుగు రకాల అబద్దాలు అడువారే అధికముగా ఉన్నారని వారి సర్వే తెల్పినది.

(నేషనల్ జాగ్రఫీక్ జూన్ 2017,మనము ఎందుకు అబద్ధమాడుదుము పుట 36-51)

మనము ఎవరి సత్య ప్రామాణికము అత్యంత ఉన్నతమైదిగా భావిస్తామో వారి పరిస్థితి ఇది. ఒకవేళ వీరు మనకు ప్రామాణికమైనచో ఒక విశ్వాసికి విచారించదగిన విషయముగును. వీరు దేవున్ని సంపూర్ణముగా విశ్వసించరు,విగ్రహారాధన చేస్తుంటారు, కాని మనము విశ్వసించినట్లు మరియు ధార్మిక బోధనల అనుసారము నడుచుకుంటామని వాగ్దానము చేసినప్పుడు, ఒకవేల సత్యము నుండి దూరమైనచో వారు కేవలం ధర్మము నుండి దూరమవడమే గాకా విగ్రహారాధనకు గురి అవుచుందురు. కావున మనము మన సత్య ప్రామాణికములను పరిశీలించుకోవలసిన అవసరమున్నది.

సాక్ష్యముల గురించి తెలుపుచు అసత్యపు సాక్ష్యములు ఇవ్వకూడదని అల్లాహు తాలా తెలిపెను. ఇబాదుర్రహ్మాన్ (దైవదాసుల) గురించి అల్లాహ్ తాలా ఇట్లనెను. **వల్లజీన లా యష్అదూన జ్జూర** (అల్ ఫుర్కాన్: 73) అనగా వారు అసత్యపు సాక్ష్యములివ్వరు. కావున మన సాక్ష్యాలు ఆర్థిక ప్రయోజనాల కోసమైనవిగా, లేదా స్వప్రయోజనాల దృష్ట్యా అసత్య సాక్ష్యాలై ఉండరాదు. మరే ఇతర ప్రయోజనాల కోసం కూడ అబద్ధపు సాక్ష్యమును ఇవ్వకూడదు. ఎందుకనగా ఒకవేళ మనము రహ్మాన్ దేవుని దాసులము కావాలని కోరినచో, విశ్వాసములో ముందుకెళ్లాలని మనము ఆశించినచో అసత్యము నుండి దూరముండవలెను. అన్నింటికన్న ముందు షైతాన్ నుండి తమను తాము కాపాడుకోవలెను. అబద్ధము పలికినచో రహ్మాన్ దేవుని నుండి దూరమవుతాము కావున, అతని నుండి అనుబంధము తెగిపోవును. దేవునితో అనుబంధము తెగిపోయినచో అప్పుడు షైతాన్‌తో అనుబంధము ఏర్పడునని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక చోట తెల్పిరి. పైగా మానవుడు షైతాన్‌కు పట్టుబడును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 12)

మన సత్యపు ప్రామాణికములు ఎలా యుండవలెనో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహివస్సల్లాం ఇట్లనిరి.

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

"మీరు హత్యలు చేయకూడదని ఇప్పుడు నేను ఉపదేశించవలసిన అవసరం లేదు. ఎందుకనగా అతి దుష్టుడు తప్ప ఎవ్వరు హత్యకు సిద్ధమగును. కాని అన్యాము కొరకు పట్టు బట్టి సత్యమును హతమర్చకూడదని నేను చెప్పుచున్నను. ఒక చిన్న బాలునితోనైనా సరే సత్యమును స్వీకరించుము. ఒకవేల నీ వ్యతిరేకులు సత్యవంతులైనచో ఎలాంటి వాదనలు చేయకుండా వెంటనే వారిని అనుసరించుము. నిజముపై నిలువుము. నిజమైన సాక్ష్యమివ్వుము. అల్లాహు తాలా ఇట్లనేను. **ఫజ్తనిబు రిజ్స మినల్ అవ్సాని వజ్తనిబూ ఖౌల జ్జూర్** (అల్ మజ్ :31) అనగా విగ్రహాముల మలినము నుండి దూరముండుము. అబద్ధము నుండి కూడ. ఎందుకనగా అది విగ్రహారాధన కంటే తక్కువ కాదు. నిజమైన దిశ నుండి మీ ముఖము మరల్చునదే మీ మార్గములో విగ్రహము. మీ తండ్రులు, సోదరులకు విరుద్ధముగానైనను నిజమైన సాక్ష్యమివ్వుము. "

(ఇజాలే అవ్హాం రూహాని ఖజాయిన్, సంపుటి 3, పుట 550)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు చోట్ల అబద్దము పలుకుటకు అనుమతి నిచ్చినట్లు, తమ దర్మమును కాపాడుకొనుటకు అబద్దమును పలుకుము అని పవిత్ర ఖుర్ఆన్ కూడ బోధించినదని, కాని ఇంజీల్‌లో అబద్దము పలకమని ఎక్కడా లేదని ఒక క్రైస్తవుడు ఆరోపణ చేసెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా సమాధానం ఇచ్చిరి.

" తెలుసుకోదగిన విషయమేమనగా పవిత్ర ఖుర్ఆన్ ఎంత గొప్పగా సత్యమార్గమును అనుసరించుమని బోధిస్తున్నదో అందులో కేవలం వందవ శాతం కూడ ఇంజీల్ బోధించడం లేడు. పవిత్ర ఖుర్ఆన్ అబద్దమును కూడ విగ్రహముతో సమానముగా పోల్చినది. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **ఫజ్తనిబు రిజ్స మినల్ అవ్సాని వజ్తనిబూ ఖౌల జ్జూర్** (అల్ మజ్ :31) అనగా విగ్రహాల మలినముల నుండి, అబద్దపు మలినము నుండి దూరముండుము. మరొక చోట అల్లాహు తాలా ఇట్లనెను. **యా అయ్యు హల్లజీన ఆమను కూను కవ్వామీన బిల్ కిస్తి షుఅదాఅ లిల్లాహి వలౌ అలా అన్ఫుసికుం అవిల్ వాలిదౌని వల్ అక్రబీన** (అన్నిసా:136) అనగా ఓ విశ్వాసులారా! మీకు, మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్దముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుము.

(నూరుల్ ఖుర్ఆన్ సంఖ్య 2, రుహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 402-403)

ఇది సత్యమునకు ప్రామాణికము. ఇది విశ్వాసమునకు కూడ ప్రామాణికమే. కాని ఎప్పటి వరకు మనము సత్యముపై నిలబడనంత వరకు న్యాయము లభించదు. ఈ ప్రామాణికము ప్రతి ఒక్క విశ్వాసి కొరకు తప్పనిసరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీనిని మిక్కిలి వివరించుతూ మరొక చోట ఇట్లు తెల్పిరి: సత్యమును పూర్తిగా పాటించనిదే న్యాయము ఏర్పడదని తెలిపిన అల్లాహు తాలా ఇట్లనెను. **లా యజిరి మన్నకుం షనాను ఖౌమిన్ అలా అల్లా తాదిలూ ఇహిదిలూ హుఅ అక్రబూ లిత్తక్వా** (అల్ మాయిదల్: 9) అనగా శత్రువు జాతులపై గల శత్రుత్వం మిమ్ములను న్యాయము నుండి దూరం చేయకూడదు. న్యాయమును పాటించుము. అందులోనే దైవబీతి గలదు. ఏ జాతులు అన్యాయముగా ఇతరులను వేదించునో, కష్ట పెట్టునో, రక్తపాతం సృష్టించునో, వారిని వెంబడించునో, వారి పిల్లలను, వారి స్త్రీలను హత మార్చునో, ఏ విధముగానైతే మక్కా నగరపు కుఫ్ఫార్ అనుసరించిరో, యుద్ధాల నుండి దూరముండలేదో అలాంటి ప్రజలతో న్యాయముగా మెలగడం ఎంత కష్టముతో కూడుకున్న పనియో ఒక్కసారి ఆలోచించుము. కాని పవిత్ర ఖుర్ఆన్ ఇలాంటి ప్రాణ శత్రువుల హక్కులను కూడ హరించకుమని, న్యాయముతో, సద్భావనతో నడుచుకొమ్మని ఆదేశించినది....... నేను మీకు సత్యమును తెల్పుచున్నాను. శత్రువుతో స్నేహముగా నడుచుకోవడం చాలా సులువే కాని, శత్రువుల హక్కులను కాపాడడం, వ్యాజ్యములో న్యాయమును తమ చేతుల నుండి వదిలి వేయకుండా చూసుకోవడం చాలా కష్టముతో కూడిన పని. ఇది పరిపూర్ణ మానవుల పని. అధికులు తమ శత్రువులతో ప్రేమాగా వ్యవహరిస్తారు, వారితో తీయని కబురులు చెప్పుతుంటారు. కాని వారి హక్కులను హరించివేస్తారు. ఒక సోదరుడు మరొక సోదరునితో ఎంతో ప్రేమగా వ్యవహరించును. ఆ ప్రేమ చాటున అతని హక్కులను హరించివేయును. ఉదా॥ ఒక వ్యక్తి వ్యవసాయ దారుడైనచో తెలివి తేటలను ఉపయోగించి ఆ వ్యవషాయ దారుడి పేరుపై భూమిని వ్రాయించరు, కేవలం ఎంతో ప్రేమ ఉన్నట్లు ప్రదర్శించును. కావున అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ప్రేమను గూర్చి తెలుపలేదు. ప్రేమ యొక్క ప్రామాణికమును గూర్చి తెలుపడమైనది. ఎందుకనగా ఒక వ్యక్తి తన ప్రాణ శత్రువుతో న్యాయముగా వ్యవహరించినచో, న్యాయమును వీడనిచో అదే సత్యమైన ప్రేమ అవుతుంది. "

(నూరుల్ ఖుర్ఆన్ సంఖ్య 2, రూహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 409-410)

ఈ ప్రామాణికములు కేవలం తాత్కాలికమైన ప్రయోజనాల వరకే పరిమితం కాదు. ప్రతి రోజు కొనసాగించు సమాజిక అంశాలకే పరిమితం కాదు, ఇది ఒక విశ్వాసి సత్యతకు ప్రామాణికము. ఒక శత్రువుకు నష్టము కల్గించుటకు కూడ అబద్ధమును పలుకరాదు. ఒక శత్రువుతోనే ఇంతటి నిజాయితితో కూడిన ప్రామాణికమును అనుసరించుచున్నప్పుడు పరస్పర అనుబంధాలలో సత్య ప్రామాణికము పెరిగినచో ప్రేమల ప్రామాణికము కూడ పెరుగును. ప్రేమలో అబద్ధము ఉండదు. ఒకరితో ప్రేమగా ఉంటూ అతనితో అబద్ధము ఆడడం సాధ్యము కాదు. ఎందుకనగా ప్రేమ అసాధరణమైనది. ఈ ప్రామాణికములను మనము పొందవలెను. సత్యమునకు ఇలాంటి ప్రామాణికములు ఉన్నచో ఒక సోదరుడు మరొక సోదరున్ని ఎన్నడు మోసం చేయలేడు.

సత్యము యొక్క ప్రాముఖ్యతను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: " అబద్ధము నష్టము కల్గించినంతగా అక్రమ మార్గము నడవడిక అంతగా నష్టమును కల్గించదు. అక్రమ మార్గము మంచిదేనని ఇక్కడ ఎవరు భావించరాదు. ఇలా ఎవరైనా భావించుకున్నచో వారు చాలా పెద్ద తప్పు చేస్తున్నారు. నా భావం ఏమిటనగా ఒక వ్యక్తి తప్పని సరి పరిస్థితులలో పంది మాంసం తిన్నచో అది వేరు విషయం. కాని అతడు తన నాలుకతో పంది లాంటి ఫత్వా జారి చేసినచో అలాంటి వారు ఇస్లాం నుండి దూరమువెళ్ళును. దేవుడు నిషేదించిన వాటిని అనుమతించదగినవిగా పేర్కొనును. దీని ద్వారా తెలియునదేమనగా నాలుక యొక్క పట్లు చాలా భయంకరమైనది. అందుకే విశ్వాసులు తమ నాలుకను చాలా వరకు అదుపులో ఉంచుకొనును. దైవభీతికి భిన్నముగా

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027


Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

అతని నోటి నుండి ఎలాంటి పదము ఉచ్చరించబడదు. అందుకే మీరు మీ నోటిని అదుపులో ఉంచుకోగలరు. ఆలోచించి సంభాషించుము."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 423)

మానవునిడు తన నోటిని అదుపులో ఉంచుకోవలెను. ఈ నోరు ఎంతో వివేకవంతమైనది. నోటికి అందినంతగా మానవుడు మాట్లాకూడదు. దాని ద్వారా అబద్ధము, నిజము రెండు వెలువడుతుండును. ఫలితముగా పిడనము, ఉపద్రవము వంటివి కూడ సంభవించును. కావున మన నోటి నుండి ఎల్లప్పుడు సత్యము వచ్చునట్లు తగు జాగ్రతగా ఉండవలెను. అంతేగాకా అన్యారాధన వంటి వాటి నుండి దూరముంచుతూ, దైవభీతిలో వృద్ధి కలుగునటు వంటి ప్రామాణికమును మానవుడు కల్గియుండవలెను.

అబద్ధమునకు అలవాటు పడిన వారి అనేక స్థితిగతులను నేను మీ ముందు ప్రవేశపెట్టాను. వీటిని పరిశీలించుకుంటు మేము ఏదైన అబద్ధమునకు అలవాటు పడినామా? అని ప్రతి ఒక్కరు తమ ప్రామాణికపు స్థాయిని గుర్తించుకోవాలి. ఒకవేళ అలవాటు పడినచో దానిని ఏ విధముగా దూరము చేసుకోవాలని ఆలోచించాలి. వాటి నుండి విముక్తి పొందు మార్గమును అల్లాహ్ తాలా మనకు తెల్పినాడు. అల్లాహ్ తాలా మనందరికి ఈ విషయమును అర్ధం చేసుకొను భాగ్యమును కల్పించుగాకా!, సత్యమును దాటి స్పష్టమైన మాటను పాటించుటకు అనుగ్రహించు గాక!.

మరో ముఖ్యమైన సత్కార్యము కూడ విశ్వాసి ప్రవర్తన కావలెను. అనగా నిరాడంబరత, అహంకారము నుండి దూరముండుట. అది అల్లాహ్ తాలా సామీప్యమును అందించును. గర్వితుల గురించి అల్లాహు తాలా ఇట్లనెను. **వలా తుసయ్యిరూ ఖద్దక లిన్నాసి వలా తమ్షి ఫిల్ అర్జి మరహన్ ఇన్నల్లాహా లా యుహిబ్బు కుల్ల ముఖ్తలిన్ ఫఖూర్** (లుక్మాన్ : 19). అనగా మానవుల కొరకు తమ చెంపలను గర్వముగా ఉబ్బించకుము. భూమిపై గర్వమును ప్రదర్శించుచు తిరగకము. అల్లాహ్ గర్వపడువారిని ఇష్టపడరు.


హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెల్పిరి: "ఇలాంటి వారు ప్రవక్తల స్థాయి కన్న కొన్ని కోట్ల స్థానం క్రిందికి ఉండెదరు. వీరు రెండు రోజులు నమాజ్‌లు సల్పి గర్వంను ప్రదర్శించెదరు. అదే విధముగా వారు రోజాలు, హజ్‌లు ముగించుకొని తమ ఆత్మను పరిశుద్ధ పరుచుకొనుటకు బదులు ఇంకా గర్వమును ప్రదర్శించెదరు. గర్వము షైతాన్ నుండి వచ్చును, షైతాన్‌గా మార్చును. మానవుడు దీని నుండి దూరము కానిదే సత్యమును స్వీకరించుట, దైవ శుభమును పొందుటలో ఇది అవరోధముగా మారును. విద్యాపరంగాను, ధనములో, గొప్పతనములో, జాతి, కుటుంబము, వంశము పరంగాను అనగా ఏ విధముగాను గర్వపడకూడదు. ఎందుకనగా తరచుగా ఈ విషయముల వల్లనే గర్వము కలుగును. మానవుడు ఈ గర్వముల నుండి తనను తాను పవిత్రము చేసుకోనిదే అల్లాహు తాలా దృష్టిలో సత్పురుషుడు కాలేడు. అంతేగాకా తమ ఉద్రేకములను బుడిద చేయునటు వంటి విజ్ఞతను కూడ అతడు పొందలేడు." ఎందుకనగా ఇది షైతాన్ భాగం. దీనిని అల్లాహ్ తాలా ఇష్టపడడు. షైతాన్ కూడ గర్వపడెను. ఆదమ్ కంటే తనను తాను శ్రేయస్కురుడనని భావించి ఇట్లనేను. **అనా ఖైరున్ మిన్ హు ఖలక్తని మిన్ నారిన్ వ ఖలక్తహు మిన్ తీనిన్** (అల్ ఆరాఫ్: 13). దీని ఫలితము ఏమైనది. అల్లాహు తాలా ఆస్థానము నుండి అది దూరము చేయబడేను. ఆదమ్ తన బలహీనతను అంగీకరించసాగెను. తద్వారా అల్లాహు తాలా శుభమునకు వారసుడయ్యెను. అల్లాహు తాలా శుభము లేనిదే ఏమియును లభించదని తెలిసినందున అతడిట్లు దుఆ చేసేను. **రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇల్లం తఘ్‌ఫిర్‌లనా వతర్ హంనా లనకూనన్న మినల్ ఖాసిరీన్** (ఆరాఫ్ : 24)."

ఈ దుఆ చదువుచుండవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన జమాఅత్‌నకు సూచించిరి. ఈ పదే పదే పఠించవలెను. నేడు మనము తుది దశకంలో యున్నాము. నరకము నుండి తప్పుకొనుటకు, అల్లాహు తాలా కరుణను పొందుటకు ఈ దుఆలు అధికముగా చేయవలసిన అవసరమున్నది.

మరల వారిట్లనిరి: "హజ్రత్ ఈసా అలైహిస్సలామును ఓ పావనమైన బోధకుడా! అని సంభాషించుటలో ఉన్న అర్థమే ఇది. అందుకు వారు నన్ను పావనుడవని ఎందుకు అన్నావని ప్రశ్నించెను. కాని నేటి కాలపు మూర్ఖపు క్రైస్తవులు ఈ పదానికి నీవు నన్ను దేవుడా అని ఎందుకు పిలువలేదనే మరొక అర్థంను ప్రచారం చేస్తున్నారు, వాస్తవానికి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఎంతో వివేకవంతమైన పదమును పలుకెను. ఈ స్వభావం ప్రవక్తలందరిలో ఉండును. స్వచ్ఛమైన పవిత్రత దేవుని నుండే వచ్చునని వారు గ్రహించిరి. అతడే దీని మూల చెలిమ, అతని నుండే ఈ పవిత్రత దిగి వచ్చును. అతడు కోరుకున్న వారికి ఆ పవిత్రతను అందించును. తాను ఇష్టము వచ్చినప్పుడు అతని నుండి తీసుకొనును. కాని ఈ దుష్టులు ఒక వైభవోపేతమైన, ప్రాధాన్యత గల పదమును దోష భావం వర్తించునట్లు ప్రచారం చేయసాగిరి. అంతేగాకా హజ్రత్ ఈసా అలైహిస్సలామును గర్వితున్ని చేసిరి. వాస్తవానికి వారు ఎంతో సున్నిత స్వభావం గలవారు."

మరల వారు పరిశుద్ధింపబడుటకు కావలసిన మరొక మార్గమును గూర్చి ఇట్లు తెల్పిరి: " నా దృష్టిలో పరిశుద్ధింపబడుటకు ఇంతకు మించిన ఉత్తమమైన మార్గము మరొకటి లేదు. అదేమనగా మానవుడు ఏ విషయంలో కూడ అనగా విద్యా పరంగా, వంశ పరంగా, ఆర్ధిక పరంగా గర్వమును, అహంకారమును ప్రదర్శించకూడదు. ఇది గాకుండా మరోక మార్గం మీకు లభించే అవకాశం కూడ లేదు. మానవునికి అల్లాహ్ తాలా చూపును ప్రసాదించినచో అతడు చూడగలడు. మరియు అంధాకారములను దూరం చేయు వెలుగు ఆకాశం నుండే వచ్చునని గ్రహించును. మానవుడు ఎల్లప్పుడు ఆకాశ వెలుగు అవసరం ఉన్నవాడు. ఆకాశం నుండి రావలసిన సూర్యుని ఉషోదయ కిరణాలు రానిచో మానవునికి కన్నులు ఉన్నను అతడు చూడలేడు. అదే విధముగా అన్ని రకాల అంధాకారములను దూరం చేసి, పరిశుద్ధత, దైవభీతిని ప్రసాదించునటు వంటి ఆత్మ పరమైన వెలుగు కూడ ఆకాశం నుండే వచ్చును. మానవుని దైవభీతి, విశ్వాసం, భక్తి అన్నియు ఆకాశం నుండే వచ్చును. ఇవన్నియు దేవుని అనుగ్రహంతోనే ముడిబడి యున్నవి. అతడు కోరుకున్నచో వీటిని ప్రసాదించును, లేనిచో వీటిని తొలగించును."

మరల వారిట్లు తెల్పిరి: " మానవుడు తన మనస్సును అణిచి వేసుకొని, ఏ మాత్రం ప్రాధాన్యత లేనిదిగా భావించుటయే అసలైన వివేకం అనబడును. వినయ, విధేయతలతో దేవుని సన్నిదిలో మోకరిల్లుచూ అతని అనుగ్రహములను ఆశించవలెను. అంతేగాకా మానసిక ఉద్రేకములను బుడిద చేయు వివేకవంతమైన జ్ఞానంను ప్రసాదించమని వేడుకోవాలి. అది ఆత్మలో వెలుగును నింపి, సత్కార్యములు చేయుటకు కావలసిన శక్తులను, ప్రోత్సాహములను జనింపజేయును. ఒకవేళ అతని అనుగ్రహం నుండి కొంత అనుగ్రహము లభించినచో, ఏదేని సమయంలో ఏ విధమైన విశాలత చేకూరినచో దానిపై గర్వం, పొగరును ప్రదర్శించకుండా ఉండవలెను. ఎందుకనగా అతడు తనను తాను ఎంత అధమునిగా భావించునో అంతే విశిష్టత, దేవుని తేజస్సు ఆకాశం నుండి క్రిందికి దిగును. అది అతనికి వెలుగును, శక్తిని ప్రసాధించును. ఒకవేళ మానవుడు ఈ అభిమతంను పాటించినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతని ప్రవర్తనలు చాలా వరకు ఉత్తమముగా




యుండును. ప్రపంచములో తనకు తాను ఏదో భావించుకోవడం కూడ గర్వము క్రిందికే వచ్చును. ఫలితముగా మానవుడు ఇతరులను దూషించును. ఇతరులను అవమాన పర్చును. ”

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 275-277)

గర్వమును వీడుటకు మానవుడు తన విలక్షణాలన్నింటిని దేవుని నుండే ప్రసాదించబడినవని భావించాలి. ప్రతి మంచి లక్షణమును అల్లాహ్ వైపే సూచించాలి. దీనిని గూర్చి మిక్కిలి తెల్పుచూ వారిట్లు తెల్పిరి: “ వాస్తవమేమనగా మానస్సులో గల చెడు అంతయు ఉద్రేకములు, చెడు లక్షణాలు, గర్వము, ప్రదర్శనకారిగా బహిర్గతమగును. దేవుని అనుగ్రహం లేనిచో వీటికి మరణం రాదు. విజ్ఞానపు మంట వాటిని కాల్చివేయనంత వరకు ఈ దురలవాట్లు కాలి బుడిదగా కూడ మారవు. అప్పుడు వారిలో విజ్ఞతతో కూడిన మంట ప్రజ్వరిల్లును. అది ప్రవర్తనల బలహీనతలను దూరం చేస్తుంది. ఫలితముగా అతడు ఉన్నత పథంలో ఉన్నా కూడ తనకు తాను అధమునిగా భావించును. తన వ్యక్తిత్వంకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వడు. వివేకపు తెజస్సుతో లభించు కాంతిని, వెలుగును తన ప్రముఖ్యత వలనే, తన సామార్థ్యముల వలనే లభించినవనిలే మాత్రం భావించడు. వాటిని తనవిగా భావించకుండా కేవలం దేవుని అనుగ్రహం కరుణ వలనే లభించినవని భావించును. ఏ విధముగానైతే ఒక గోడపై సూర్యుని కిరణాలు పడినచో ఆ గోడను అవి మెరిపించునో, ఇందులో గోడ యొక్క విశేషత ఏమి ఉండదని భావించినట్లే నాకు లభించిన ఈ వెలుగు కూడ నా ఏదేని విశిష్టత వలన కాదని తనను తాను భావించుకొనును. ఆ గోడ ఎంత తెల్లగా ఉంటే అంతే ఎక్కువగా ఆ గోడ కూడ మెరిసిపోతుంది. ఇది వేరే అంశం. మొత్తానికి ఆ వెలుగు ప్రకాశింప జేయుటలో ఆ గోడ యొక్క విశిష్టత మాత్రం ఏమియు లేదు. దాని విశిష్టత కేవలం సూర్యునికే దక్కును. అంతేగాకా ఆ గోడ నీ వెలుగును తొలిగించుకొమ్మని సూర్యున్ని ఆదేశించలేదు.అదే విధముగా ప్రవక్తల స్వభావం ఉంటుంది. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహములు, శుభముల కిరణములు వారి హృదయముపై పడుతుంటాయి. వారిని ప్రకాశింపజేస్తుంటాయి. అందుకే వారు స్వయముగా ఎలాంటి ప్రకటణలు చేయరు. పైగా అన్ని రకాల శు భములను కేవలం అల్లాహ్ తాలా వైపు నుండే వచ్చినవని భావించెదరు. ఇదే వాస్తవము. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మీరు మీ కర్మల వలన స్వర్గంలో ప్రవేశించెదరా? అని ప్రశ్నించినప్పుడు అలా ఏ మాత్రం కాదు, కేవలం దేవుని అనుగ్రహంతోనే ప్రవేశించెదనని సమాధానం ఇచ్చిరి. ప్రవక్తలు తమ ఏ శక్తి, సామార్థ్యములను కూడ తమవిగా చెప్పుకోరు. వారు దేవుని నుండే వాటిని పొందుతారు కావున వారు అవి దేవుని నుండే వచ్చినవని ప్రచారం చేయుదురు. ”

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 274-275)

కావున ప్రవక్తలు అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక భక్తులైనందున వారి పరిస్థితి ఈ విధముగా ఉన్నప్పుడు సాధరణ మానవుని పరిస్థితులు ఏ విధముగా ఉండవలెనో ఆలోచించుకోవలెను. దేవుని అనుగ్రహములపై ఎంతగా కృతజ్ఞతలు తెలుప వలెనో, ఎంతగా విధేయతను పాటించవలెనో ఆలోచించవలెను.

హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సల్లం పద్ధతనిని అవలంభించుచు వారు తెలిపిన మార్గమును అనుసరించుచు సర్వ పాపముల నుండి దూరముండుచు అన్ని గొప్ప ప్రవర్తనలను పాటించుటకు అల్లాహు తాలా అనుగ్రహించు గాక! అల్లాహు తాలా సామీప్యమును అందించు విధముగా మన సత్యపు ప్రామాణికములు యుండు గాక! అల్లాహు తాలాకు ఇష్టమైన విధముగా మన నిరాండంబరత ప్రామాణికములు యుండు గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన విధముగా మనము వారి జమాఅత్ సభ్యులము అగుదుము గాక!

(ఆమీన్)

( 2 పేజి తరువాత)

నేడు ఈ తోటలోనే సు:ఖ, శాంతులు గలవు ఓ ప్రజలారా!

సమయం కొద్దిగా ఉన్నది, త్వరగా రమ్ము, ఓ మూర్ఖపు ప్రజలారా!!

ఒకే వేదికపై మూడు సార్లు తలాక్ చెప్పి వివాహ బంధమును తెంచుకోవాడానికి ఇస్లాం ఏ విధముగా కూడ అనుమతించడం లేదు. హదీసు పండితులు ఒకే వేదికపై చెప్పిన మూడు తలాక్‌లను మూడుగా కాకుండా కేవలం ఒక్కటిగానే పరిగణిస్తారు. కాని హన్ఫీలు వాటిని మూడు తలాక్‌లుగా భావించి, శాశ్వతముగా భార్య భర్తల బంధం తెగిపోయినట్లుగా ఫత్వా (ఆదేశాలు) జారి చేస్తారు. వాస్తవానికి హన్ఫీల అభిమతంను వారి ఫిఖ్అ (ధర్మ శాస్త్రము) ప్రకారముగా చూసినచో ఒకే వేదికపై మూడు సార్లు తలాక్ చెప్పినచో ఆ తలాక్‌ను అశాస్త్రీయమైన తలాక్‌గా భావిస్తారు, అంతేగాకా అలా తలాక్ ఇచ్చిన వారిని పాపత్ములుగా కూడ భావిస్తారు. ఇలా వారు ఒకవైపు ఒకే వేదికపై చెప్పిన మూడు తలాక్‌ల ఆచారమును ఆశాస్త్రీయమైనదిగా భావిస్తునే మరోవైపు ఆచరణలో మాత్రం భార్య భర్తల బంధానికి శాశ్వతముగా తెగిపోయినదని జారి చేస్తారు.

హన్ఫీల ప్రముఖ ఫిఖ్అ గ్రంథము “ఖుదూరి” లో తలాక్‌ను గూర్చి ఈ విధముగా గలదు. ఈ గ్రంథమును వారు వారి అన్ని ధార్మిక కళాశాల (మదర్సాల) లో బోధిస్తుంటారు.

అనగా: తలాక్‌ను మూడు రకాలుగా చెప్పుకోవచ్చు, ఒకటి ఉత్తమమైన తలాక్ (తలాక్-ఏ-అహసన్), రెండవది సాంప్రదాయకమైన తలాక్ (తలాక్-ఏ-సున్నత్), మూడవది ఆశాస్త్రీయమైన తలాక్ ( తలాక్-ఏ-బిద్అత్). ఉత్తమమైన తలాక్ అనగా భర్త తన భార్యకు పరిశుభ్రముగా ఉన్న రోజులలో కేవలం ఒక్క సారి మాత్రమే తలాక్ చెప్పాలి. దాని గడువు (ఒక నెల) ముగియనంత వరకు రెండవ తలాక్ చెప్పరాదు. పరిశుభ్రమైన రోజులు అనగా భర్త తన భార్యతో వైవాహిక సంబంధమును కొనసాగించని రోజులని అర్థం. సాంప్రదాయకమైన తలాక్ అనగా మూడు పరిశుభ్రమైన గడువులలో మూడు సార్లు తలాక్ చెప్పటం. అశాస్త్రీయమైన తలాక్ అనగా ఒకేసారి (ఒకే గడువులో) మూడు సార్లు తలాక్ చెప్పడం. ఈ విధానంలో చెప్పిన తలాక్‌ను తలాక్-ఏ-బత్తగా ఆమోదించబడినప్పటికి, ఈ విధముగా తలాక్ చెప్పిన భర్తను పాపాత్ముడిగా భావించబడును.

ఈ సిద్ధాంతము ద్వారా మనకు తెలియునదేమనగా, ఒకే వేదికపై మూడు సార్లు ఇచ్చిన తలాక్, ఇటు ఉత్తమమైన తలాక్ అనుపించుకోదు, అటు సాంప్రదాయబద్ధమైన తలాక్ అనిపించుకోదు. అది కేవలం అశాస్త్రీయమైన తలాక్ అనే అనిపించుకొనును. ఇలాంటి ఆశాస్త్రీయమైన ఆచరణలకు, చర్యలకు ధర్మ శాస్త్రముతో ఎలాంటి సంబంధము ఉండదు. పైగా ఇలాంటి అశాస్త్రీయమైన కర్మలు మానవున్ని భ్రష్టతవైపు తీసుకవెళు ్ళను. ఈ విషయమును గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి:

హజ్రత్ జాబిర్ (ర) ఈ విధముగా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: ఉత్తమమైన వాక్కు దేవుని వాక్కు (దేవుని గ్రంథము), ఉత్తమమైన నడవడిక ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నడవడిక, అతి హేయమైన చర్య ధార్మిక ఆచారములలో దూరాచారాలకు (నూతన విధానాలకు) చోటు కల్పించడం. ప్రతి దురాచారము దుర్మార్గం వైపు తీసుకెళ్ళును.

హన్ఫీలకు ప్రవక్త అనుచరుడు రకాన (ర) గారు తన భార్యకు ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను ఒకే తలాక్‌గా భావించి తన తలాక్‌ను వెనుకకు తీసుకొమ్మని ఆదేశించిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్ పట్ల చాలా అవగాహాన ఉన్నప్పటికి కూడ వారు ఆ హదీస్ ప్రకారం సమస్యను పరిష్కరించడం లేదు. ఇదెంతో విచారించదగిన విషయం.

(రాబోవు సంచికలో చదువుము)

**జీవిత చరిత్ర**

**హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు**

**హజ్రత్ షేఖ్ యాఖూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు**

( చివరి భాగం)

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవ**

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు దివారాత్రులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో నిమగ్నమయ్యేవారు. దీనిని వారు తమ కొరకు గౌరవప్రదముగా భావించేవారు. వారు స్వయముగా ఇట్లు తెలిపిరి.

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూత్ర విసర్జనకు పోయినప్పుడు నేను నీరందించేవాడిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానితో శుభ్రము చేసుకునేవారు. అనంతరం తమ హస్తమును భూ మట్టిలో రుద్దేవారు. అప్పుడు నేను మరో నీటి చెంబును తీసుకొచ్చి ఇచ్చేవాడిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానితో వజూ చేసుకునేవారు".

(సునన్ అబీ దావూద్)

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు పట్ల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అపార నమ్మకముండెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడైనా ఏదేని వస్తువు అస్‌హాబుస్సఫ్ఫలో పంచిపెట్టినప్పుడు అధికముగా హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ద్వారనే పంచిపెట్టేవారు. ఎవరినైనా పిలిపించదలచినచో కూడ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ద్వారనే పిలిపించేవారు.

**వారి జ్ఞాపక శక్తి**

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు గడిపిన ఈ అతి కొద్ది కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములోని ప్రతి చర్య, కార్యము, వారి ప్రార్థనలు, సద్గుణములను చాలా దగ్గరి నుండి వారు దర్శించినారు. వారి ఉపదేశములను తమ యదలో దాచుకున్నారు. అనంతరం వారి ప్రయోజనమును ముందుకు మంచిగా పంచిపెట్టినారు. ఆరంభములో వారికి ఆంహజ్రత్ పవిత్ర ఉపదేశములు గుర్తుండేవి కావు. ఈ విషయమును వారు స్వయముగా ఇట్లు తెలిపిరి.

"ఒక రోజు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మీతో అనేక విషయములను వింటాను. కాని (జ్ఞాపక శక్తి తక్కువ యున్నందున) కొన్ని మీ ఉపదేశములను మరచి పోతుంటానని వేడుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చద్దరు పరచుమని అనగా నేను చద్దరు పరచినాను. వారు రెండు చేతులతో దోసిళ్లు చేసి చద్దరులో వేసిరి. ఈ చద్దరును చుట్టుకొని తమ యదకు తాకించుకొనుమని ఆదేశించగా నేను యదకు తాకించుకున్నాను. ఆ తరువాత నేనెన్నడు వారి ఉపదేశమును మరచిపోలేదు".

(సహీ బుఖారి కితాబుల్ ఇల్మ్ సంపుటి 1 పుట 22)

వారు చాలా ప్రేమతో హదీసులను చెప్పేవారు. ఒక్కో సారి అందరి కంటే నా ప్రియమైన మిత్రుడు అబుల్ ఖాసిమ్ ఇట్లనిరని అనేవారు. మరోసారి నా అభిమాన రూపం తెలిపెను అని చెప్పే వారు. ఒక్కో సారి అత్యంత సత్యుడు, అత్యంత ధృవీకరించబడిన వారిట్లనిరనే వారు. ఇలా చెప్పేటప్పుడు వారి స్వరములో దుఃఖము తొణికిసలాడేది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములు వినుటలో వారికి ఎంత ఆసక్తి యుండెననగా ఒక సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములో చిక్కిన ధనమును పంచి పెట్టుచుండగా ప్రజలు నాకు నాకు అంటూ అడుగుచుండిరి. కాని వారు మౌనముగా యుండిపోయిరి. అబూ హురైరహ్ నీ మిత్రులు చిక్కిన ధనమును అడుగుచున్నారు. కాని నీవు మాత్రము మౌనముగా యున్నావని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మీతో విద్యను యాచించుచున్నానని అనిరి. ఇదే కారణము వలన అందరి కంటే ఎక్కువ హదీసుల నిధిని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు అందించిరి. వీటి సంఖ్య 5374కు చేరినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు జాతుర్రికా, వాదియుల్ ఖురా, హునైన్, తబూక్ యుద్ధములలో పాల్గొను అనుగ్రహము పొందిరి. ఇదే విధముగా మక్కా విజయము సందర్భమున కూడ వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుండిరి. ఇంకా హజ్జతుల్ విదా సందర్భమున వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుండే సత్కారము పొందిరి.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు హయాంలో మార్గభ్రష్ట కుట్ర మొదలైనప్పుడు వర్తమాన ఖలీఫాతో కలిసి హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఈ కుట్రను అంతమొందించుటకు శతవిధాలా కృషి చేసిరి.

ఈ అంశము గురించి కూడ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు హదీసులు తెలిపినారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు శుభప్రద కాలములో వారు సీరియా మైదానములో జరిగిన యర్మూక్ యుద్ధములో కూడ పాల్గొనిరి.

(తారీఖ్ దమిష్ఖ్ పుట 429)

ఇదే విధముగా ఫారూఖీ కాలములో అజర్ బాయిజాన్, ఆర్మీనియాపై దాడి చేసినప్పుడు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇతర అనుచరులతో కలిసి ఒక వీర సైనికునిగా పాల్గొనిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు హయాంలో వారిని బహ్‌రైన్‌నకు గవర్నర్‌గా నియమించబడెను. ఇంకా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు ఖిలాఫత్ హయాంలో కూడ వారు అనేక యుద్ధములలో పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుపై తిరుగుబాటుదారులు దాడి చేసినప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హును రక్షించుటకు వచ్చిన అనుచరులలో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు కూడ యుండిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 345)

దాదాపు 78 సం॥ల వయసులో బనూ ఉమయ్యా కాలములో హిజ్రి 58వ సం॥లో వారు మృతి చెందిరి.

(2)

ఇప్పుడిక నేను నా అంశములోని రెండవ విషయము అనగా సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ షేఖ్ యాఖూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు జీవిత చరిత్ర సంఘటనలను ప్రస్తావింతును. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ అనుచరులలో చేర్చిన అదృష్టవంతులలో హజ్రత్ షేఖ్ యాఖూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు కూడ గలరు. హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు వలె వీరికి కూడ అనేక విద్యాపరమైన సేవలు చేయు అనుగ్రహము లభించినది. వారు క్రీ.శ. 1872లో జలంధర్ జిల్లాలోని జాడ్లాలో వారు జన్మించిరి. క్రీ.శ. 1957లో 90 సం॥ల వయసులో వారు సికింద్రాబాద్‌లో పరమపదించిరి. ఇదే విధముగా 19 సం॥లు తమ ప్రియమైన సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సహవాసములో వారితో లబ్ది పొంది, వారి అనుసరణలో అనేక విద్యాపరమైన సేవలు చేయు అనుగ్రహము పొందిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరణము తరువాత 48 సం॥లు అహ్మదియ్యా ఖిలాఫత్ నీడన గొప్ప సేవలు చేయు అనుగ్రహము పొందిరి.

ఖాదియాన్ నుండి సంస్థ తరపున ఒక పత్రిక వెలువడవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరేవారు. అందుకు క్రీ.శ. అక్టోబర్ 1897లో ఖాదియాన్ నుండి అనేక ఇబ్బందులు ఎదురైనను చారిత్రాత్మక పత్రిక "అల్‌హకమ్" ను జారీ చేసిరి. దీనిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక హస్తమని తెలిపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వెంట వేంబ్లే కాన్ఫరెన్స్‌లో పాల్గొనుటకు యూరప్‌లో పర్యటించే సత్కారము కూడ లభించినది. కనుక మస్జిద్ ఫజల్ లండన్ శంకుస్థాపన సందర్భమున కూడ వారక్కడ యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కుటుంబము ప్రత్యేకంగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. తో వారికి అమితమైన అభిమానము యుండెను. వారి కుమారుడు క్రీ.శే. షేఖ్ మహ్‌మూద్ అహ్మద్ ఇర్ఫాని గారి కథనము ప్రకారము వారు పదే పదే మరణ వాంగ్మూలము రూపంలో తమ సంతానమునకు ఇట్లు ఉపదేశించిరి. విభేదముల సమయమున మీరు హుజూర్ కుటుంబమును అనుసరించుము. ఎందుకనగా అల్లాహ్ తఆలా వారితో సాన్నిహిత్య వాగ్దానము చేసెను. అల్లాహ్ తఆలా ఇట్లు q T&y q T. انی معک ومع اہلک

పత్రికా రంగముతో పాటు ఖుర్‌ఆన్ విశ్లేషణ, రచనలో కూడ హజ్రత్ షేఖ్ యాఖూబ్ అలీ ఇర్ఫాని రజి. గారికి అమితాసక్తి యుండెను. వారు మొదటి నుండే అల్‌హకమ్ పత్రికలో హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి. ఖుర్‌ఆన్ విశ్లేషణ, సూచనలను తమ పత్రికలో వరుసగా ప్రచురించేవారు. రచనలతో పాటు దేశ వార్తల శీర్షికలో వారు వివిధ లిఖిత

పూర్వక చర్చలను కొనసాగించేవారు. ఒక సారి నూర్ అఫ్షాఁ క్రైస్తవ పత్రిక ఒక లిఖిత పూర్వక చర్చను ప్రారంభించెను. తుదకు దానిని పాద్రి న్యూటన్ మూసివేసెను. ఇదే విధముగా కొందరు ఆర్యులతో కూడ వారు చర్చించిరి. వీరిలో లాల లభ్భరామ్ నయ్యర్, లాల ముర్లిధర్ ఆఫ్ లుధ్యానా యుండిరి.

వ్యతిరేకుల సమాధానము కొరకు ఖాదియాన్ నుండి ఒక పత్రికను ముద్రించాలని ఆరంభము నుండే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆలోచించేవారు. కాని ఖాదియాన్ నుండి పత్రిక వెలువడుటకు ఆర్థిక ఇబ్బందులు యుండెను. ఖాదియాన్ నుండి ఒక పత్రిక వెలువడాలని ఒక విన్నపమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారు పంపిరి. ఇందుకు బదులుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వహస్తముతో వారికిట్లు వ్రాసిరి.

"పత్రిక అవసరమే. కాని మాకు ఈ విషయములో ఎలాంటి అనుభవము లేదు. కాని మన జమాఅత్ బీదల జమాఅత్. ఆర్థిక భారమును మోయలేదు. మీరు మీ అనుభవముతో జారీ చేయగిలిగినచో జారీ చేయగలరు."

హజ్రత్ ఇర్ఫాని రజి. ఇట్లు వ్రాసిరి.

"క్రీ.శ. 1897 డిసంబర్‌లో ఖాదియాన్ వార్షిక సభ వచ్చినప్పడు ఇక్కడ ఒక ధార్మిక పాఠశాల జారీ చేయాలని ప్రతిపాదన వచ్చెను. ఇందుకు సేవ ఎవరు చేస్తారను ప్రశ్నకు బదులుగా నేను సేవ చేయుటకు సిద్ధమని తెలపినాను. ఈ విధముగా అల్లాహ్ తఆలా నన్ను అభిమాన ప్రాంతమునకు చేర్చెను".

హజ్రత్ ఇర్ఫాని గారు వేగంగా వ్రాయుటలో నైపుణ్యము కలిగియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహవాస శుభముతో ఇందులో మరింత నిష్ణాతులైరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఉపదేశములను అనుక్షణం వ్రాయుటయే వారి ప్రియమైన కార్యముగా మారెను. హుజూర్ మస్జిద్‌లో విజ్ఞాన సమావేశములో ఉపదేశించుచున్నను లేదా ఏదేని ఉపన్యాసము చేయుచున్నను లేదా విహారములో అనుచరులకు, ప్రచారము పొందుచున్న సభ్యులకు ప్రచారము చేయుచున్నను లేదా ప్రయాణములో ఏ విషయము చెప్పినను హుజూర్ అలైహిస్సలాం వాక్యములను యథావిధిగా వ్రాసి అల్‌హకమ్ పత్రికలో ప్రచురించి ప్రజల దాహము తీర్చుటకు ప్రయత్నించేవారు. హుజూర్ అలైహిస్సలాంనకు అందిన సువార్తవాణుల పవిత్ర పదములను కూడ వెంట వెంటనే ప్రపంచానికి అందించేవారు.

నేటికి వంద, 125 సం॥ల క్రితం యున్న ఇబ్బందికర పరిస్థితులను మనమిప్పడు అంచనా వేయలేము. ఎంతటి క్లిష్టమైన పరిస్థితులలో ఖాదియాన్ వంటి చిన్న నగరములో తగిన సౌకర్యములు లేకున్నను ఎంతో కష్టపడి వర్తమాన ఇమామ్ ఉపదేశములను అందించేవారు. ఇదే కారణమున అల్‌హకమ్, అల్‌బదర్ పత్రికలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన రెండు హస్తములుగా పేర్కొనిరి.

(జిక్రె హబీబ్ పుట 193, తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 236)

క్రీ.శ. 1934లో అల్‌హకమ్ పునఃప్రారంభము సందర్భమున ఒక ప్రత్యేక సందేశమిచ్చుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు వ్రాసిరి.

"సంస్థ మొట్ట మొదటి పత్రిక అల్ హకమ్. దీనికి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చివరి రోజులలో బదర్‌కు సేవ చేయు అవకాశము లభించినదో అది కోట్లు ఖర్చు పెట్టినను మరో పత్రికకు లభించదు". (తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 643)

**రచనలు**

రచనను వారు జీవితాంతం కొనసాగించిరి. ఇది 60 సం॥ల సుదీర్ఘ కాలము వరకు కొనసాగినది. ఈ కాలములో వారు సుమారు 50 కంటే అధిక పుస్తకములను రచించిరి. వీటిలో హయాతె అహ్మద్ ఆరు సంపుటములలో గలదు. ఇదే విధముగా సీరత్ హజ్రత్ అమ్మాజాన్ రజి. అస్మాఉల్ ఖుర్‌ఆన్ ఫిల్ ఖుర్‌ఆన్, ఖుర్‌ఆనీ దుఆఓఁ కె అస్రార్, అమ్సాలుల్ ఖుర్‌ఆన్, హయాత్ మీర్ నాసిర్ నవాబ్ రజియల్లాహు అన్‌హు, రహ్మతుల్లిల్ ఆలమీన్ ఫీ కితాబిమ్ముబీన్ ప్రఖ్యాతి గాంచిన పుస్తకములు.

వారు తమ జీవితములోని చివరి రోజులను సికింద్రాబాద్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ అలాహ్‌దీన్ గారితో అలాహ్‌దీన్ బిల్డింగ్‌లో గడిపినారు. అక్కడ వారు తమ స్వంత పనులతో పాటు రచన, జామఅత్ సేవలు, దర్సుల్ ఖుర్‌ఆన్‌ను జీవితమంతా కొనసాగించినారు. గౌ॥ మౌలానా హకీమ్ ముహమ్మద్దీన్ గారొకసారి నాకిట్లు తెలిపిరి.

హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు హైద్రాబదాద్‌లోని జూబ్లి హాల్లో ప్రతి రోజు క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్ దర్స్ బోధించేవారు. ఒక రోజు నేను చూడగా దర్స్‌లో క్రీ.శే. గౌ॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అలాహ్‌దీన్ తప్ప మరెవ్వరు లేకుండిరి. మీరు ఒక్క వ్యక్తి కొరకే దర్స్ బోధించుచున్నారని మౌల్వీ గారడగగా నేను దర్స్ కూడ కేవలం ఈ నవయువకుని కొరకే బోధించుచున్నాని హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు సమాధానమిచ్చిరి.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు ఎంత మేరకు వ్యక్తిత్వమును గుర్తించే వారో, ఎవరు ఎంత వరకు లబ్ది పొందుతారో దైవ కాంతితో తెలుసుకునేవారో గమనించండి. ఇదే క్రీ.శే. గౌ॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అలాహ్‌దీన్ గారు తరువాత సంస్థకు గొప్ప సేవలు చేయు అనుగ్రహము పొందిరి. సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యా వంటి మహా గొప్ప పదవిని అధిష్ఠించి అల్లాహ్ ఆస్థానములో చేరిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించి, మహనీయులతో పాటు తన సన్నిహితమును ప్రసాదించుగాక!

జీవితమంతా జమాఅత్ సేవలు చేసిన తరువాత హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు 90 సం॥ల వయసులో 5 నవంబర్ 1957 తేదీన సికింద్రాబాద్‌లో మృతి చెంది, బహిష్తి మఖ్బరహ్ ఖాదియాన్‌లో సమాధి చేయబడిరి.

గౌ॥ శ్రోతలారా! నా ఉపన్యాసము చివరలో హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు మరణ వాంగ్మూలము నుండి ఒక పంక్తిని నేను ప్రవేశపెట్టుచున్నాను. ఇందులో అహ్మదియ్యా ఖిలాఫత్ రక్షణ కొరకు అన్ని రకాల త్యాగములు సమర్పించాలని వారు తమ సంతానమునకు ఉపదేశము చేసిరి. వారిట్లు ఉపదేశించిరి.

"నేను నేడొక రహస్యమును చెప్పక యుండలేను. నా సంతానము దగ్గర ఉత్తరములు యున్నవి. వారికి తెలుసు. నేను ఎల్లప్పడు వారికిట్లు ఆదేశించుంటిని. ఈ కిలాఫత్ చాలా గొప్ప ఖిలాఫత్. దీనికి తప్పక తీవ్రమైన వ్యతిరేకత ఎదురగును. ఖిలాఫత్‌తో ముడిపడి యుంటూ దానిని రక్షించుటయే మీ జీవితములలోని ఏకైక కర్తవ్యము. మీరు తమను తాము అంతము చేసుకొని దానిని రక్షించినా సర్వము మీదే అగును. మీ ప్రపంచములో ఖిలాఫత్ ఒక్కటే నిధి. అల్లాహ్ కృపానుసారము నేను జీవితమంతా ఖిలాఫత్ సేవకునిగా యున్నాను. ఖిలాఫతే అల్లాహ్ తఆలా మహిమల దర్పణమను వాస్తవమును నేను వివేకముతో గ్రహించినాను. అల్లాహ్ తఆలా అవతరణ దర్పణమైన వీరుడు మహ్‌మూద్ రూపంలో అవతరించెను. ఇప్పటి వరకు వారిని ఒక సాధారణ మానవునిగా భావించువారు తప్పిదములో యున్నారు. ముస్లిహ్ మౌవూద్‌నకు గల శుభవార్తలన్ని వారి ఉనికిలో పూర్తి అయినవి. ఈ గొప్ప సంస్థ అభివృద్ధి చెందును. అల్లాహ్ తఆలా వాగ్దానములు పూర్తి అగును. ఈ ఖిలాఫత్ నుండి దూరమున్న వ్యక్తి దురదృష్టవంతుడు. ఖిలాఫత్ త్రాడును గట్టిగా పట్టుకొనుటయే సకల అనుగ్రహములు, సర్వ శుభములకు కారణము. పరిచయస్తులకు, నా చిరంజీవులకు, పిల్లలకు నేను తెలుపునదేమనగా ఇది గొప్ప ఖిలాఫత్. దీనితో పాటు పెద్ద పెద్ద కష్టములు కూడ తప్పవు. దీని శుభములు, ఫలములను ఏ కన్ను చూడలేదు, ఏ చెవి వినలేదు, ఏ హృదయము ఊహించలేదు. అందుకే ఈ విలువైన నిధి కొరకు తమ సకల శక్తులను, ధైర్యములను, ప్రియమైన వస్తువులను త్యాగము చేయుము. మీరు మీ పెద్దలు, మిత్రులు, బంధువులు, సంతానము నుండి దూరమైనను, ధనమును విడిచిపెట్టినను, సర్వమును విడిచి దీనితో ముడిపడియున్నా, దీని రక్షణలో ఏ ప్రమాదమును లెక్క చేయనిచో కూడ మీరు సర్వమును పొందినట్లే. నేను నా కర్తవ్యమును పూర్తి చేసినాను. నేను అల్లాహ్ తఆలా దయానుసారము ఈ నిర్ణయముతో ఏకీభవించుచున్నాను".

(అల్ ఫజల్ 8 జూలై 1973 పుట 1)

గౌ॥ శ్రోతలారా! మొదటి కాలము, చివరి కాలమునకు చెందిన మహా గొప్ప అనుచరులు వీరు. వీరిలోని ప్రతి ఒక్కరు మనకు ఆదర్శమే. ప్రపంచ నాయకులు హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము నా అనుచరులు నక్షత్రముల వలె యున్నారు. ఎవరిని మీరు అనుసరించినా సన్మార్గమును పొందగలరను ప్రకారము వీరుండిరి. ఈ ఆకాశ నక్షత్రముల అడుగుజాడలలో నడిచే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఆమీన్.

( 12వ పేజి తరువాత)

ఇవ్వబడినదనగా ముసల్మానులపై వారు పదే పదే దాడులు చేయుచుండిరి. ఫలితముగా వారు కేవలం ఇస్లాంనే గాకుండా ధార్మిక స్వేచ్ఛను కూడ అంతం చేయాలని నిశ్చయించుకొనిరి. పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుచున్నది. ఒకవేళ ముసల్మానులకు వారి దాడులను ఎదుర్కొనుటకు అనుమతి నివ్వనిచో ప్రపంచములో చర్చీలు గాని, మందీరాలు గాని, మస్జిద్‌లు గాని, ఇతర ఆరాధన కేంద్రాలుగాని ఏవి కూడ సురక్షితముగా ఉండేవి కావు. కావున ప్రజలు వారి ఇష్టానుసారముగా వారి ధార్మిక హక్కుతో ఆరాధనలు చేసుకోనుటకు స్వేచ్ఛ ఉండాలనే లక్ష్యముతోనే ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచర వర్గం యుద్ధాలలో పాల్గొనిరి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: ఇస్లాం ఇతరుల హక్కులను హరించి వేస్తుందని ఇస్లాం పై నిందలు మోపే కాలంలో మనము ఉన్నాము. కాని వారి ప్రచారానికి పూర్తి వ్యతిరేకముగా వాస్తవము ఉన్నది. ఇస్లాం ధర్మపు బోధనలు మానవులందరి మరియు ఇతర ధర్మాల వారి హక్కులన్నింటిని కాపాడుటకు కావలసిన బరువు బాధ్యతలను మోయుచున్నది. ఇస్లాం ధర్మము యూదులు, క్రైస్తవుల హక్కులను కాపాడుతుంది. హిందువుల, సిక్కుల హక్కులను కూడ కాపాడుతుంది. ఇతర ధార్మిక వ్యవస్థల, ఇతరుల సిద్ధాంతాలను కూడ గౌరవిస్తుంది. ఇస్లాం యొక్క ఈ ఉన్నత ప్రామాణికమును సుస్థిరపర్చుటకే పూర్వంలో ముస్లింలు తమ ప్రాణాలను కూడ త్యాగం చేసిరి. తద్వారా ధార్మిక స్వేచ్ఛ, ధర్మపు రక్షణ రెండింటిని ప్రపంచానికి అందజేసెను.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: అదే విధముగా త్వాహా ఆధ్యాయపు 132వ సూక్తిలో మరొక ఇస్లాం సిద్ధాంతము పొందుపర్చడమైనది. అందులో ఏ జాతి కూడ మరొక జాతి సంపదను కొల్లగొట్టుటకు ప్రయత్నించ రాదని, తనది కాని సంపదను ఆక్రమించు అత్యాశను కల్గిఉండరాదని బోధించడమైనది. కాని నేడు మనము ప్రపంచమును చూసినచో ప్రతి ఒక్కరు ఇతరుల సంపదను అక్రమముగా ఆక్రమించుకొనుటకు హుహ్యాలు రచించున్నారు. వారి ధనము, సంపదను అనవసర అవసరాల కోసం వృదాగా ఖర్చులు చేయించుచున్నారు. నేడు జరుగుతున్న యుద్ధాల వెనుక గల ఆంతర్యము కూడ ఇదియే. నిజానికి ఈ స్వార్థం, అత్యాశ మానవ విలువలను పూర్తిగా నాశనం చేసినవి. ప్రపంచ శాంతిని కూడ విచ్ఛిన్నం చేసినవి. ఉదా॥ కొన్ని దేశాలలో ఉన్న ఖనిజ సంపదను, పేట్రోలియం వంటి ముడి సరుకును ఆక్రమించుకోవడం కోసం మరి కొన్ని దేశాలు సంపద ఉన్న దేశాల ప్రజల హక్కులను కాల రాస్తున్న పట్టించుకోవడం లేదు. కాని ప్రజలు గ్రుడ్డివారు కాదు, మూగవారు కాదు, చెవిటి వారు కాదు. ఇలాంటి ఫాలసిలు న్యాయబద్ధమైన పునాదులపై లేవని ప్రతి ఒక్కరు గ్రహించ గల్గుతున్నారు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: దాని ప్రతిఫలం స్వాభావికముగా కోపం, ఆవేధన రూపంలో బహిర్గతమవుతుంది. వారి ఈ ద్వేషము కేవలం వారి ప్రభుత్వ మార్గదర్శకుల వరకే పరిమితం కాకుండా సంపదను ఆక్రమించాలనే తపన, ఈర్ష్య ఉండి ఇతరుల ప్రయోజనాలను పట్టించుకోకుండా కేవలం తమ స్వాప్రయోజనాల గూర్చే ఆలోచించే శక్తివంతమైన దేశాలపై కూడ ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వాలు ఇలాంటి విషయాలలో న్యాయబద్ధముగా నడుచుకోవాలి. స్వంత ప్రయోజనాలను వీడి ప్రపంచ శ్రేయస్సును దృష్టియందుంచుకోవాలి. ఒకవేళ ఇస్లాం బోధనలను ఖచ్చితముగా పాటించినచో ప్రపంచములో ఉన్న ఈ అశాంతిని, అభద్రత భావంను శాశ్వతముగా దూరం చేయవచ్చును.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: వాస్తవమేమనగా నేడు ముస్లింలు స్వయముగా ఇస్లాం బోధనల అనుసారం నడుచుకోవడం లేదు. ఈ కారణం వలనే నేడు వారి దేశాలు వారి ఆధీనము నుండి ఇతరుల చేతులలోకి వెళ్ళుచున్నవి. ఇదెంతో బాధకరమైన విషయం. అనేక జాతులు, అనేక రాజ్యాల మధ్య శాంతిప్రధమైన వాతవరణమును నెలకొల్పుటకు అనువైన బోధనలను అల్లాహ్ తాలా ప్రత్యక్షముగా ముసల్మానులకు అందించడమైనది. అయినా కూడ ఈ ముసల్మానులే ఇతరులను మించి తమ దేశానికే ద్రోహం తలపెట్టుచున్నారు. ఇస్లాం కేవలం న్యాయము, ధర్మము, దయా, కరుణ వంటి బోధనలను బోధిస్తున్నది. కాని ముస్లిం ప్రపంచములో కేవలం అత్యాశ, విద్వేషమే మనకు అధికముగా కనిపిస్తుంది. అంతమాత్రమునే నేడు ప్రపంచములో నెలకొన్న అశాంతి, అభద్రత భావమునకు కారణము మనము ముసల్మానులే నని చెప్పలేము. ప్రపంచపు అగ్ర రాజ్యాలు కూడ న్యాబద్ధమైన ఫాలసీలను అనుసరించక పోవడం కూడ ఇందుకు ఒక ముఖ్య కారణమే. వాస్తవానికి ఇవి మండే మంటపై పేట్రోల్ చల్లినట్లుగా వ్యవహరిస్తున్నాయి. అందువలనే అనిచ్చితితో కూడిన పరిస్థితులు ఏర్పడినవి. ఇంకా ఏర్పడుతూనే ఉన్నాయి. ఈ అగ్ర రాజ్యాలు ప్రపంచ సుస్థిరతకు పాటుపడే బదులు తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తున్నాయి. అంతేగాకా ఈ అలజడులతో కూడిన వాతవరణం నుండి లాభము పొందుటకు ప్రయత్నిస్తున్నాయి. కొన్ని అగ్ర రాజ్యాలు ముస్లిం దేశాలతో ఆయుధాల వ్యాపారం నిర్వహిస్తున్నాయి. మరికొన్ని అగ్ర రాజ్యాలు ఉగ్రవాదులకు, దేశ ద్రోహులకు ఆయుధాలు సరఫరా చేస్తున్నాయి.

అన్నింటిని మించి పశ్చిమ దేశాలలో తయారు చేయబడుచున్న అణ్వాస్త్రాలు కూడ ఉగ్ర మూకల చేతులకు జిక్కినవి. ఈ విధముగా ఈ అలజడులను బాహ్యాముగా కూడ ప్రోత్సహించడం జరుగుతుంది. నేను తెల్పుచున్న ఈ విషయాలు క్రొత్తవి కానేకాదు, ప్రజలు ఈ విషయాలను ఎప్పటి నుండో ప్రస్తావిస్తూనే వస్తున్నారు.

వీటన్నింటిని మించి మిక్కిలి బాధకు గురి చేయు మరో అంశం ఏమిటనగా, అగ్ర రాజ్యాలు కూటములుగా ఏర్పడుచున్నవి. అభివృద్ధి చెందుతున్న దేశాల కన్న అగ్ర రాజ్యాల ప్రభావమే ప్రపంచముపై అధికముగా ఉన్నది. కావున ఈ కూటమిల ఏర్పాట్లు రాబోవు కాలంలో ఎంతో భయకరమైన పరిస్థితులను నెలకొల్ప వచ్చును. ఇలాంటి అపాయకరమైన అంశాలను మనము ఎంతో త్వరగా పరిష్కరించుకోవాలి. లేనిచో మూర్ఖత్వంతో కూడిన వారి నడవడిక ప్రళయదినమును తలపించు విధముగా జరుగు యుద్ధమునకు బాటలు వేయుచున్నది. ఈ యుద్ధం ఫలితము ఎవరు ఊహించనంత భయంకరముగా ఉండును. ఈ యుద్ధం వలనే సంభవించే నష్టఫలములు కొన్ని తరాల వరకు కూడ సంక్రమిస్తూనే ఉంటాయి. అందుకే అల్లాహ్ తాలా మానవ జాతికి వివేకంను, ఆలోచన జ్ఞానంను ప్రసాదించవలెనని దుఆ చేయుచున్నాము. ప్రసాదించునని నమ్మకంను కల్గి యున్నాము.

చివరిలో హుజూర్ అన్వర్ ఈ విధముగా ప్రసంగించిరి: అల్లాహ్ తాలా ప్రతి ధర్మమునకు, ప్రతి జాతికి ఇతర ధర్మముల, ఇతర జాతుల హక్కులను చెల్లించు భాగ్యము కల్గించు గాకా!, అన్ని రకాల అన్యాయముపై న్యాయమునకే విజయము చేకూర్చుగాకా!, ప్రతి ఒక్కరు తమ సృష్టి కర్తను గుర్తించాలని నేను దుఆ చేయుచున్నాను. అంతేగాకా దేవుడే సర్వ లోకాలను పోషించువాడని మరియు అతడు అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి అనే నమ్మకం కూడ వారికి కల్గుగాకా!, అంతేగాకా అతడు అన్ని ధర్మాల వారిని, అన్ని కులాల వారిని ఐక్యమత్యముగా ఈ ప్రపంచములో జీవనం కొనసాగించాలని కోరుకుంటున్నాడు. మానవులందరు అతని ప్రేమ, దయా, అనుగ్రహాల వలన పరస్పరం ఏకమై సు:ఖ ప్రధమైన జీవితంను గడుపు గాకా!, దేవుడు ఈ స్ఫూర్తి ప్రపంచమంతట వ్యాపించునట్లు చేయుగాకా!, మనము మన జీవితంలో స్వచ్ఛమైన సు:ఖ శాంతులను చూసువారలుగా దేవుడు చేయుగాకా!,ఈ పదాలతోనే నేను మరొక సారి ఇక్కడికి వచ్చినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మీ అందరికి చాలా చాలా కృతజ్ఞతలు.

హుజూర్ అన్వర్ గారి ఈ ప్రసంగము 6:18 ని॥ వరకు కొనసాగినది. హుజూర్ అన్వర్ గారి ప్రసంగం ముగియగానే సభికులందరు చప్పట్లు కొట్టుచు వారి వారి ఆహా భావాలను వ్యక్తపర్చిరి.

ఆ తరువాత హుజూర్ గారు దుఆ చేయించిరి. దుఆ తరువాత రాత్రి భోజనంను వడ్డించడం జరిగినది. అతిథులందరు హుజూర్ అన్వర్ గారి సమక్షంలో భోజనం చేసిరి.

భోజనం తరువాత అతిథులు ఒక్కొక్కరుగా హుజూర్ గారిని కలవసాగిరి. అతిథులందరు హుజూర్ గారితో ఫోటో దిగినారు. హుజూర్ అన్వర్ ప్రతి ఒక్కరితో ముచ్చటించిరి. అతిథులందరితో ముచ్చటించు ఈ కార్యక్రమము సుమారు ఒక గంట 20 నిమిషాల వరకు కొనసాగినది. (సమాప్తం)

( ఆధారము బదర్ వార పత్రిక జనవరి 19, 2017)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 20 JUL 2017 Issue No. 29

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

## కెనడాలోని వాన్ పట్టణములో శాంతి సదస్సు నిర్వాహణ:

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన భాగస్వామ్యం మరియు విజ్ఞానవంతమైన ప్రసంగము.

## వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మారిజియో బెవిలక్వా, మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్, కౌన్సిలర్ సిటి ఆఫ్ వాన్ గౌ॥ మెరిలిన్ లిఫ్రిటి గార్ల ఉపన్యాసములు.

( చివరి భాగం)

ప్రపంచ చరిత్రను చూసినచో గత జాతుల మధ్య కూడ విభేదాలు తలెత్తినాయి. బాధకరమైన విషయమేమిటనగా ఆ విభేదాలే నేడు కూడ తలెత్తుచున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడాని పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్ మాఇదా అధ్యాయపు 9వ సూక్తిలో బుద్ధి చాతుర్యము, ఓర్పును పాటించమని సూచించడమైనది. అంతేగాకుండా శత్రుత్వం, ద్వేషం ఈ రెండు అన్యాయమును, ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రేరేపించరాదని కూడ హెచ్చరించినది. కేవలం న్యాయము, నిష్పాపరత ఈ రెండే ఎల్లప్పుడు దేవుని ప్రీతిని పొందునట్లు చేయును.

పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్ఫాల్ అధ్యాయపు 62వ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా ఆదేశించెను. ఎల్లప్పుడు శాంతిస్థాపనకు కృషి చేయట ముసల్మానుల బాధ్యత. అందుకోసం వచ్చిన ఏ అవకాశమును కూడ పొరపాటున కూడ చేయి జార్చుకోరాదు. అంతేగాకా ఈ సూక్తిలోనే మరో విషయమును కూడ తెల్పినది, అదేమనగా యుద్ధం లేదా తగాద తరువాత శత్రువు లేదా ప్రత్యర్థి సందిని కోరుకున్నచో ఆ సమయంలో మీరు తప్పకుండా సందిని కుదుర్చుకొనుటకు ప్రాధాన్యత ఇవ్వవలెను. ఈ సూక్తియే గాకా తదుపరి సూక్తిలో అల్లాహ్ తాలా మరల ఈ విధముగా ఆదేశించెను. ఒక వారు మీతో ఒడంబడిక కుదుర్చుకొని మిమ్ములను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నట్లు మీరు భావించినను, అల్లాహ్‌పై మీరు విశ్వాసంను పెంచుకొని ఒడంబడికను కుదుర్చుకోవలెను. అంతేగాకా ఎప్పుడైనా, ఎక్కడైనా శాంతి స్థాపనకు ఒడంబడికను కుదుర్చుకొనుటకు ఏ చిన్న అవకాశము లభించినను ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా పూర్తి నమ్మకంతో ఒడంబడికను కుదుర్చుకొనుటకు ప్రాధాన్యత నివ్వవలెనని, అట్టి అవకాశంను వదిలి వేయుటకు ఎలాంటి సాకులు, కారణాలను వెదుకకూడదని ముసల్మానులకు పదే పదే ఆదేశించడమైనది.

హుజూర్ అన్వర్ మరల ఇట్లనిరి: ఇవి ఇస్లాం బోధనలు, ఇవి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన కర్మలు. శాంతి స్థాపన కోసం ఇంతగా పాటుపడిన వారు కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరేనని చరిత్ర కూడ సాక్ష్యము పలుకుతుంది. ఈ అంశంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎవ్వరు పోటి పడలేరు. ఒకవేళ ఎవరైన న్యాయబద్ధముగా, మానవత్వంతో ఇస్లాం ప్రారంభపు రోజులను చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖులఫాయే రాషిదీన్‌ల కాలంలో చేసిన యుద్ధాలన్ని కేవలం ఆత్మరక్షణ కోసం శత్రువులను ఎదుర్కొనుటకు చేసిన యుద్ధాలేనని, అంతేగాకా ఆ యుద్ధాలన్ని శత్రువులే అన్యాయముగా ముసల్మానులపై దౌర్జన్యం చేస్తూ వారిని అంతమొందించుటకు ప్రారంభించినవే తప్ప ముసల్మానులు ప్రారంభించినవి కావని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు శాంతి స్థాపనకే ప్రయత్నించేవారని తప్పకుండా గ్రహించెదరు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లనిరి: యుద్ధాలను, వైశమ్యాలను అంతమొందించుటకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోని ముమమ్మద్ అధ్యాయపు 5వ సూక్తిలో ఒక బంగారు మార్గమును సూచించిరి. అదేమనగా, యుద్ధం ముగిసిన తరువాత విజయము పొందిన వర్గీయులు కరుణను కురిపిస్తూ వారి చేతులో బంధీలుగా ఉన్న వారందరిని విడిచివేయవలెను. ఆ బంధీలను ఉపకార దృక్పథంతో లేదా కొంత మొత్తమును పరిహారముగా తీసుకొని వారిని విడిచిపెట్టవలెను. కాని నేడు మనము సంవత్సరాలకు, సంవత్సరాలుగా బందీలుగా చెరసాలలో బందించి వారి పట్ల ఎంత కౄరముగా ప్రవర్తించడమును చూస్తున్నాము. బహుశా వారిలో లక్షలలో ఒకరికి న్యాయము జరిగి విడుదల చేయబడుతారు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: అందుకు భిన్నముగా మనము అత్యంత ప్రసిద్ధి గాంచిన యుద్ధముగా పేర్కొనబడే బదర్ యుద్ధమును చూసినచో ముష్రిమేతరులైన మక్కా వాసులు ఇస్లాంను శాశ్వతముగా నాశనం చేయుటకు పూర్తిగా ప్రయత్నించిరి. అయినా కూడ ఆ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో దయను కురిపించిరి. వారు ప్రతీకారం తీర్చుకొనుటకు బదులు వారు వ్యతిరేకులకు నిశ్చియించిన శిక్ష వలన తరువాత కాలంలో రెండు విభిన్న వర్గాల ఐక్యతకు పూనది వేసినది. యుద్ధ ఖైదిలతో ప్రతికారం తీర్చుకొనుటకు బదులు చదవడం, వ్రాయడం వచ్చిన ఖైదిలకు చదువు రాని ముస్లింలకు చదువు నేర్పించమని ఆదేశించిరి. ఈ విధముగా విద్యను బోధించడం వలన వారు చెరసాల నుండి విముక్తి పొందినారు. ఈ విధముగా యుద్ధ వాతవారణంను శాంతియుత వాతవరణంగా మార్చిన ఇలాంటి ఉదాహరణలు ప్రపంచములో సామాన్యముగా ఎక్కడా దొరకవు. ముసల్మానుల పట్ల కౄరముగా ప్రవర్తించిన వారి పట్ల కూడ ప్రేమగా వ్యవహరించడం జరిగినది. వారిని ఉపాధ్యాయులుగా కూడ ఉపయోగించుకోవడం జరిగినది. ఈ ఉదాహరణ ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు రెండు కోణాలు మనకు స్పష్టముగా కనిపిస్తున్నాయి. అందులో ఒకటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులతో దౌర్జన్యముగా ప్రవర్తించిన వారితో ఏనాడు ప్రతికారం తీర్చుకోలేదు, వారి పట్ల దురుసుగా ప్రవర్తించలేదు. రెండవది వారి దృష్టిలో విద్యకు ఎంతటి ప్రాముఖ్యత గలదో కూడ మనకు అర్థం అవుతుంది. ప్రజలు జీవనపు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వారు కోరుకునేవారు. అందుకు మార్గం విద్య ఒక్కటే అని వారు గ్రహించిరి. ఏ ప్రపంచ నాయకుడు కూడ ఈ కోణంలో ఆలోచించడు. నిశ్చయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివేకం, విజ్ఞతలో ఎంతో ఘనుడని వారి ఆచరణల ద్వారా తెలుస్తుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా ప్రసంగించిరి: కాని నేడు కొందరు ముసల్మానుల విద్వేషపూరితమైన చర్యల వలన ప్రపంచమంతయు ఇస్లాం ఒక మతోన్మాధ, అసహనమైన ధర్మమని ప్రచారం చేయుటం జరుగుతుంది. కాని వాస్తవానికి ఇస్లాం ధర్మమే ధార్మిక స్వేచ్ఛను, వ్యక్తిగతమైన స్వేచ్ఛలతో కూడిన బోధనలను బోదించడమైనది. ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడి పనికిరాదని ఇస్లాం స్పష్టముగా తెలియపర్చినది. ధార్మిక అంశం హృదయంతో ముడిపడి యున్నది. ఆరంభములో ముసల్మానులలు యుద్ధాలు చేయడం వాస్తవమే. కాని ఆ యుద్ధాలు ఇతర దేశాల సరిహద్దులను ఆక్రమించుటకు గాని, లేదా ముస్లిమేతరులను బలవంతముగా ముస్లింగా మార్చుటకు చేయబడలేదు. వారు కేవలం ధార్మిక స్వేచ్ఛ హక్కును ప్రపంచ వ్యాప్తముగా స్థిరపర్చడం కోసం పోరాటం చేసిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధనలు ఈ విషయమును ఎంతో స్పష్టముగా బోధించినవి. ఈ విధమైన ప్రతిఘటనతో కూడిన యుద్ధాలు కొనసాగించమని ముసల్మానులకు అల్ హజ్ అధ్యాయపు 41వ సూక్తిలో అల్లాహ్ తాలా ఆదేశించడమైనది. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు: ఈ అనుమతి వారికి ఎందుకు

( 11వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz